



# ప్రభాత సూర్య

PRABHATA SURYA

తెలుగు దిన పత్రిక

www.suryaa.news

హైదరాబాద్

2-3-2026


వెల: రూ.5/-

పేజీలు: 8

సంపుటి: 01

సంచిక: 180

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

## ఒక్క దెబ్బకు 48 మందిని లేపేశాం

- అమెరికా, ఇజ్రాయెల్ దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ అలీ ఖమేనీ మృతి
- ఒకేసారి 48 మంది ఇరాన్ అగ్రనేతలను అంతం చేశామన్న ట్రంప్
- ఇజ్రాయెల్ సహా గల్ఫ్ దేశాలపై ఇరాన్ క్షిపణి దాడుల పరంపర
- భారత్ నుంచి వెళ్లే 50కి పైగా ఎయిర్ ఇండియా విమానాలు రద్దు

2లో



## న్యాయవాదులు సరిగ్గా ఆలోచిస్తేనే.. ప్రజలకు సరైన న్యాయ జరుగుతుంది!

- తిరుపతిలో కోర్టు భవనాల సముదాయానికి శంకుస్థాపన శుభసూచికం
- నూతనంగా వచ్చే న్యాయవాదులు మరింత చురుకుగా వ్యవహరిస్తున్నారు
- న్యాయవాదులు సరిగ్గా ఆలోచిస్తేనే ప్రజలకు సరైన న్యాయ జరుగుతుంది

# మధ్యప్రాచ్యంలో తీవ్ర ఉద్రిక్తతలు...

## తెలుగువారికి సీఎం రేవంత్ రెడ్డి సూచన

- గల్ఫ్ దేశాల్లోని తెలుగువారు అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్ సూచన
- ఎంబసీల మార్గదర్శకాలను ఎప్పటికప్పుడు పాటించాలని పిలుపు
- బహ్రెయిన్‌లోని తెలుగువారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్న ఏపీ స్పీకర్ అయ్యన్న
- అవసరమైతే కేంద్రంతో మాట్లాడి క్షేమంగా రప్పిస్తామని హామీ



గల్ఫ్ దేశాల్లో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో, అక్కడ నివసిస్తున్న తెలుగు ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. యుద్ధ మేఘాలు అలుముకుంటున్న వేళ.. ప్రజల భద్రతే తమకు ముఖ్యమని స్పష్టం చేశారు. ఇరాన్‌తో పాటు ఇతర గల్ఫ్ దేశాల్లోని పరిస్థితులను తెలంగాణ ప్రభుత్వం నిశితంగా గమనిస్తోందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. అక్కడి తెలుగువారు భారత రాయబార కార్యాలయాలు జారీ చేసే హెచ్చరికలు, భద్రతా సూచనలను తప్పకుండా పాటించాలని కోరారు. ఏవైనా అత్యవసర పరిస్థితులు తలెత్తితే.. కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకుని పౌరులను క్షేమంగా వెనక్కి రప్పించేందుకు రాష్ట్ర యంత్రాంగం

2లో




# దేశానికే ఆదర్శంగా అమరావతి జస్టిస్ సిటీ

## విజయవాడలో మధ్యవర్తిత్వంపై రాష్ట్రస్థాయి సదస్సు

- ముఖ్య అతిథిగా హాజరైన సీజేఐ జస్టిస్ సూర్యకాంత్
- జస్టిస్ సిటీలో అంతర్జాతీయ స్థాయి వసతులు కల్పిస్తామన్న సీఎం
- న్యాయ వ్యవస్థకు అవసరమైన భూములు ఇచ్చేందుకు సిద్ధమని ప్రకటన
- అమరావతిని బ్లూ గ్రీన్ ఫీల్డ్ రాజధానిగా తీర్చిదిద్దుతున్నామని వెల్లడి

అమరావతిలో నిర్మిస్తున్న జస్టిస్ సిటీని దేశంలోనే అత్యుత్తమ మోడల్ గా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. విజయవాడ వేదికగా ఆంధ్రప్రదేశ్ స్టేట్ లీగల్ సెల్ అథార్టీ ఆధ్వర్యంలో 'మధ్యవర్తిత్వం'పై జరిగిన రాష్ట్రస్థాయి సదస్సులో ఆయన పాల్గొన్నారు. భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ సూర్యకాంత్ ముఖ్య అతిథిగా హాజరైన ఈ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు ప్రసంగిస్తూ.. రాష్ట్రంలో న్యాయ వ్యవస్థ బలోపేతానికి, మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఉద్ఘాటించారు. రాజధాని నిర్మాణంలో భాగంగా జస్టిస్ సిటీలో న్యాయ వ్యవస్థకు అవసరమైన అన్ని రకాల మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నామని చంద్రబాబు వివరించారు. ముఖ్యంగా జుడిషియల్ అకాడమీ, లీగల్ సర్వీసెస్ అథార్టీ, మీడియేషన్ సెంటర్, ఇంటర్నేషనల్ లా

- మిగతా 2వ పేజీలో



## డీసీసీల అధ్యక్షులకు నేడు రాహుల్ క్లాస్

- సంస్థాగత నిర్మాణం, పార్టీ ఆలోచనల గురించి దిశానిర్దేశం
- మాటామంతితో పాటు ఫొటో సెషన్లలో పాల్గొననున్న కాంగ్రెస్ అగ్రనేత
- నేడు అనంతగిరిలో తెలంగాణ, ఏపీ డీసీసీ అధ్యక్షుల శిక్షణా శిబిరం ముగింపు
- హాజరుకానున్న రాహుల్‌గాంధీ, సీఎం రేవంత్, పీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్ తదితరులు

2లో

# గల్ఫ్ దేశాల్లోని భారతీయుల భద్రతపై ప్రధానంగా చర్చ

- ఢిల్లీకి రాగానే అత్యవసరంగా సమావేశం కానున్న ప్రధాని మోదీ
- పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో సీసీఎస్ భేటీ
- ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ మృతి వార్తలతో పెరిగిన ఆందోళన
- రక్షణ, హోం, విదేశాంగ, ఆర్థిక మంత్రులతో కీలక సమీక్ష

## మధ్యప్రాచ్యం ఉద్రిక్తతలపై ప్రధాని మోదీ అత్యవసర సమావేశం

- ఢిల్లీకి రాగానే అత్యవసరంగా సమావేశం కానున్న ప్రధాని మోదీ
- పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో సీసీఎస్ భేటీ
- ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ మృతి వార్తలతో పెరిగిన ఆందోళన
- గల్ఫ్ దేశాల్లోని భారతీయుల భద్రతపై ప్రధానంగా చర్చ
- రక్షణ, హోం, విదేశాంగ, ఆర్థిక మంత్రులతో కీలక సమీక్ష



## మానవ తప్పిదం వల్లే వేటపాలెం బ్లాస్టింగ్..!

- 21 మంది మృతి.. వేటపాలెం ఫైర్ వర్క్స్‌లో భీకర విస్ఫోటం
- ఫోరెన్సిక్ రిపోర్ట్ సంకేతాలు.. సల్ఫర్ ఒరిపిడి లేదా స్పార్క్ కారణమా?
- భద్రతా నిబంధనల ఉల్లంఘన.. ఒక్క షెడ్డులో 20 మందికి పైగా కార్మికులు
- ప్రభుత్వ చర్యలు వేగం.. యజమాని కుటుంబంపై కేసులు నమోదు

# ఖమేనీ ఖతం

- హైదరాబాదులో నల్ల దుస్తులు ధరించి రోడ్డెక్కిన షియా ముస్లింలు
- ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ హత్యపై హైదరాబాద్‌లో నిరసనలు
- అమెరికా, ఇజ్రాయెల్ దాడులను ఖండిస్తూ భారీ ర్యాలీ
- ఖమేనీ మృతికి సంతాపంగా ఇరాన్ కాన్సులేట్ వద్ద జెండా అవనతం



అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్త దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ మరణించడంపై హైదరాబాద్‌లో తీవ్ర నిరసనలు వ్యక్తమయ్యాయి. ఆదివారం పాతబస్తీలోని షియా ముస్లింలు పెద్ద ఎత్తున రోడ్లపైకి వచ్చి ఆందోళన చేపట్టారు. ఖమేనీ మరణవార్త ధృవీకరణ కావడంతో పాతబస్తీలోని షియా ప్రాబల్యం ఉన్న ప్రాంతాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి. పురానీ హవేలీ, నూర్ ఖాన్ బజార్, దారుల్షా తదితర ప్రాంతాల్లో నల్ల దుస్తులు ధరించి, చేతిలో ఖమేనీ ఫొటోలు పట్టుకుని ర్యాలీలు నిర్వహించారు.

- మిగతా 2వ పేజీలో

# గల్ఫ్ దేశాల్లోని భారతీయుల భద్రతపై ప్రధానంగా చర్చ

(మొదటి పేజీ తరువాయి)

రెండు రోజుల రాష్ట్రాల పర్యటన ముగించుకుని ఢిల్లీకి రాగానే ప్రధాని నరేంద్ర మోదీ ఆదివారం రాత్రి అత్యవసర సమావేశం నిర్వహించనున్నారు. పశ్చిమాసియాలో యుద్ధ మేఘాలు కమ్ముకున్న నేపథ్యంలో.. దేశ అత్యున్నత నిర్ణయాక వ్యవస్థ అయిన భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ (సీసీఎస్)తో ఆయన భేటీ కానున్నారు. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా వైమానిక దాడులు చేయడం, ఇదే సమయంలో ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ మరణించడంతో గల్ఫ్ ప్రాంతంలో పరిస్థితి ఒక్కసారిగా మారిపోయింది. ఈ పరిణామాల దృష్ట్యా భారత్ అప్రమత్తమైంది. రాజస్థాన్, గుజరాత్, తమిళనాడు, పుదుచ్చేరి పర్యటనలు ముగించుకుని రాత్రి 9:30 గంటల సమయంలో ప్రధాని ఢిల్లీ చేరుకుంటారు. వచ్చిన వెంటనే రక్షణ, హోం, విదేశాంగ, ఆర్థిక శాఖ మంత్రులతో కూడిన సీసీఎస్ బృందంతో సమావేశమవుతారు. ఈ అత్యవసర భేటీలో ప్రధానంగా పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతలు, భారత్‌పై వాటి ప్రభావం గురించి చర్చించనున్నారు. ముఖ్యంగా యూఏఈ, ఇతర గల్ఫ్ దేశాల్లో నివసిస్తున్న లక్షలాది మంది భారతీయుల భద్రత, ఇంధన భద్రత (చమురు ధరలు), సముద్ర వాణిజ్య మార్గాల రక్షణ వంటి అంశాలపై సమీక్ష నిర్వహించనున్నారు. అవసరమైతే భారతీయులను స్వదేశానికి రప్పించేందుకు (ఎవాక్యుయేషన్) తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపైనా చర్చ జరగనుంది. అంతర్జాతీయంగా పరిస్థితులు వేగంగా మారుతున్న వేళ.. దేశ ప్రయోజనాలను కాపాడేందుకు, వ్యూహాత్మక నిర్ణయాలు తీసుకునేందుకు మోదీ సర్కార్ ఈ సమావేశానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది.

## మధ్యప్రాచ్యంలో తీవ్ర ఉద్రిక్తతలు...

(మొదటి పేజీ తరువాయి)

సిద్ధంగా ఉందని భరోసా ఇచ్చారు. ఈ మేరకు అక్కడి ఎంబసీలతో టచ్‌లో ఉండాలని అధికారులను ఆదేశించారు. మరోవైపు, బహ్రెయిన్‌లోని తెలుగువారి భద్రతపై ఏపీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఆరా తీశారు. ఇరాన్ దాడుల నేపథ్యంలో బహ్రెయిన్‌లో ఆందోళన నెలకొంది. అక్కడ సుమారు 50 వేల మంది ఏపీ వాసులు ఉపాధి పొందుతుండగా, వారిలో అయ్యన్న సొంత నియోజకవర్గమైన నర్సీపట్నం వారే అధిక సంఖ్యలో ఉన్నారు. ఈ క్రమంలో అక్కడి తెలుగువారితో ఫోన్‌లో మాట్లాడిన స్పీకర్.. ధైర్యంగా ఉండాలని, సురక్షిత ప్రాంతాల్లో తలదాచుకోవాలని సూచించారు. ఆపద సమయంలో ఏపీఎన్ఆర్‌టీఎస్ ద్వారా సాయం చేసేందుకు ఏపీ ప్రభుత్వం సిద్ధంగా ఉందని అయ్యన్న తెలిపారు. పరిస్థితి విషమిస్తే కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడితో మాట్లాడి.. తెలుగువారిని సురక్షితంగా స్వదేశానికి తీసుకొచ్చే ఏర్పాట్లు చేస్తామని హామీ ఇచ్చారు.

## ఖమేనీ ఖతం



(మొదటి పేజీ తరువాయి)

తంజీమ్-ఎ-జాఫరీ సంస్థ పిలుపు మేరకు పురానీ హవేలీలోని మజార్-ఎ-ఇబ్నే-ఖతూన్ నుంచి భారీ ర్యాలీ ప్రారంభమైంది. ఈ సందర్భంగా ర్యాలీలో పాల్గొన్న పలువురు కంటతడి పెడుతూ నినాదాలు చేశారు. అణచివేతకు వ్యతిరేకంగా పోరాడినందుకే ఖమేనీని పొట్టనబెట్టుకున్నారని, అగ్రరాజ్యాలకు తలొగ్గని నేతగా ఆయన నిలిచారని షియా మత పెద్దలు కొనియాడారు. ముస్లింల మధ్య ఐక్యత లేకపోవడమే ఈ విషాదానికి దారితీసిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు ఖమేనీ మృతికి సంతాప సూచకంగా హైదరాబాద్‌లోని ఇరాన్ కాన్సులేట్ కార్యాలయం వద్ద ఆ దేశ జాతీయ జెండాను అవనతం చేశారు. ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు పాతబస్తీలో ముందు జాగ్రత్తగా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. కాగా, శనివారం ఉదయం టెహ్రాన్‌లో తన నివాసంలోని కార్యాలయంలో ఉండగా అమెరికా, ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో 86 ఏళ్ల ఖమేనీతో పాటు ఆయన కుమార్తె, అల్లుడు, మనవడు కూడా మృతి చెందారని ఇరాన్ మీడియా వెల్లడించింది.



# మానవ తప్పిదం వల్లే వేటపాలెం బ్లాస్టింగ్..!

కాకినాడ జిల్లా వేటపాలెం శివార్లలోని 'సూర్యశ్రీ ఫైర్ వర్క్స్' కేంద్రంలో శనివారం మధ్యాహ్నం సంభవించిన భీకర విస్ఫోటం పెను విషాదాన్ని మిగిల్చింది. పచ్చని పొలాల మధ్య బాణసంచా తయారీలో నిమగ్నమైన కార్మికులపై మృత్యువు ఒక్కసారిగా విరుచుకుపడింది. ఈ ప్రమాదంలో 21 మంది ప్రాణాలు కోల్పోగా, పలువురి పరిస్థితి ఇప్పటికీ విషమంగానే ఉంది. ఈ ఘోర ప్రమాదం కేవలం ఒక యాదృచ్ఛిక ఘటన కాదని, పూర్తిగా మానవ తప్పిదం , భద్రతా నియమాల ఉల్లంఘన వల్ల జరిగిన ఘోరమని అధికారిక వర్గాలు ప్రాథమికంగా నిర్ధారించాయి. మధ్యాహ్నం సుమారు రెండు గంటల సమయంలో, భోజన సమయం కావడంతో కొంతమంది కార్మికులు బయటకు వెళ్లిన తరుణంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. యూనిట్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో భారీ స్థాయిలో నిల్వ ఉన్న బాణసంచా బాంబుల్లా పేలిపోయాయి. ఈ విస్ఫోటం ఎంత తీవ్రంగా ఉందంటే, దాని శబ్దం సుమారు ఐదు కిలోమీటర్ల మేర వినిపించడమే కాకుండా, సమీప గ్రామాల్లోని ఇళ్లపై కూడా ప్రభావం చూపింది. మృతదేహాలు తునాతునకలై 50 మీటర్ల దూరం వరకు గాలిలో ఎగిరి పొలాల్లో పడిపోయాయంటే పేలుడు తీవ్రత ఎంత భీకరంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. దాదాపు 14 గంటల తర్వాత కూడా సంఘటనా స్థలంలో ఇంకా పొగలు వస్తూనే ఉన్నాయంటే నిల్వ ఉన్న మందుగుండు సామగ్రి ఎంత భారీగా ఉందో స్పష్టమవుతోంది. ఫోరెన్సిక్ నిపుణుల పరిశీలన ప్రకారం, ఈ విస్ఫోటానికి రెండు ప్రధాన కారణాలు ఉండవచ్చని తెలుస్తోంది. బాణసంచా తయారీలో కీలకమైన సల్ఫర్‌ను గొట్టాల్లో నింపి దట్టించే సమయంలో ఏదైనా చిన్నపాటి ఒరిపిడి జరిగి ఉండవచ్చు లేదా గాలిలో తేమ శాతం , రసాయనాల కలయికలో తేడా రావడం వల్ల ప్రమాదం సంభవించి ఉండవచ్చు. మరో ప్రధాన వెర్షన్ ప్రకారం, బాంబులకు ఉండే వత్తులను కట్ చేసే కటింగ్ మిషన్ వద్ద కార్మికులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల వచ్చిన ఒక చిన్న నిప్పురవ్వ (రాజుఖుతీని), పక్కనే ఉన్న భారీ నిల్వలకు అంటుకుని ఉండవచ్చని భావిస్తున్నారు. ఈ రెండు సందర్భాల్లోనూ మానవ తప్పిదమే ప్రధాన పాత్ర పోషించిందని అధికారులు స్పష్టం చేస్తున్నారు. నిజానికి ఈ పరిశ్రమకు 2027 వరకు అనుమతులు ఉన్నప్పటికీ, క్షేత్రస్థాయిలో భద్రతా ప్రమాణాలను యజమాన్యం పూర్తిగా విస్మరించింది. నిబంధనల ప్రకారం ఒక షెడ్డులో కేవలం ఎనిమిది మంది మాత్రమే ఉండాల్సి ఉండగా, జాతరల కోసం వచ్చిన భారీ ఆర్డర్లను పూర్తి చేసే తొందరలో ఏకంగా 20 మందికి పైగా కార్మికులను ఒకే చోట కూర్చోబెట్టి పనులు చేయించారు. దీనివల్ల ప్రమాదం జరిగినప్పుడు తప్పించుకునే అవకాశం లేకుండా పోయింది.

# న్యాయవాదులు సరిగ్గా ఆలోచిస్తేనే.. ప్రజలకు సరైన న్యాయ జరుగుతుంది!

తిరుపతి రూరల్ మండలం దామినేడు వద్ద నిర్మించనున్న 16 కోర్టు భవనాల సముదాయానికి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తులు, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తులు అండ్ న్యాయవాదులు సహా పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ.. తిరుపతిలో కోర్టు భవనాల సముదాయ నిర్మాణం శుభసూచికమని తెలిపారు. కొత్త కోర్టులు నిర్మించబడటం ద్వారా న్యాయవ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని, ప్రజలకు వేగంగా న్యాయం అందించే అవకాశాలు పెరుగుతాయని ఆయన పేర్కొన్నారు. 'తిరుపతిలో కోర్టు భవనాల సముదాయానికి శంకుస్థాపన శుభసూచికం. న్యాయ వ్యవస్థ మరింత బలోపేతం అవుతుంది. నూతనంగా వచ్చే న్యాయవాదులు మరింత చురుకుగా వ్యవహరిస్తున్నారు. ప్రజలు తమకు న్యాయం జరగాలని కోర్టు మెట్లు ఎక్కుతారు. న్యాయవాదులు సరిగ్గా ఆలోచిస్తేనే వారికి సరైన న్యాయ జరుగుతుంది. అనారోగ్య సమస్య రాగానే నయమవుతుందన్న నమ్మకంతో ఆసుపత్రికి వెళుతారు. వైద్యులు ఇచ్చిన భరోసాతో తమకు బాగా అవుతుందని నమ్ముతారు. అలానే కోర్టుకు వచ్చామంటే తమకు కచ్చితంగా న్యాయం జరుగుతుందని నమ్మకంతో రావాలి' అని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ అన్నారు.

# ఒక్క దెబ్బకు 48 మందిని లేపేశాం



"ఒక్క దెబ్బకు 48 మంది ఇరాన్ అగ్రనేతలను లేపేశాం.. ఇది మాకు అద్భుత విజయం" అంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా ప్రకటన చేశారు. మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు తారాస్థాయికి చేరాయి. మార్చి 1 నాటికి పరిస్థితి చేజారిపోయి, పూర్తిస్థాయి యుద్ధ వాతావరణం నెలకొంది. అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా చేపట్టిన 'ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ' ఇరాన్ గుండెల్లో గుబులు రేపింది. ఈ దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ మరణించడం ఇరాన్ చరిత్రలోనే అతిపెద్ద విషాదంగా మారింది. టెహ్రాన్ నడిబొడ్డున అమెరికా, ఇజ్రాయెల్ దళాలు విరుచుకుపడ్డాయి. దాదాపు 1,200కు పైగా బాంబులు, ఆయుధ సామగ్రితో ఇరాన్‌పై దాడి చేశాయి. ఈ విధ్వంసంలో ఇరాన్ అగ్రనాయకత్వం కుప్పకూలింది. ట్రంప్ చేసిన వ్యాఖ్యలు ఈ దాడి తీవ్రతను కళ్లకు కడుతున్నాయి. ఇరాన్ ఒకవేళ ప్రతీకారానికి దిగితే, ఇంతకంటే భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని ట్రంప్ తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. అటు ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు కూడా ఇది తమ ఉనికి కోసం జరుగుతున్న యుద్ధమని, దాడులను మరింత ఉద్ధృతం చేస్తామని స్పష్టం చేశారు. అయితే, తమ నాయకుడి మరణంతో రగిలిపోతున్న ఇరాన్ ప్రతీకార దాడులకు దిగింది. ఇజ్రాయెల్‌లోని బీట్ షెమెష్‌పై బాలిస్టిక్ మిస్సైల్స్‌తో దాడి చేయడంతో 8 మంది మరణించారు. అటు గల్ఫ్ జలాల్లోని ఇంధన ట్యాంకర్లే లక్ష్యంగా ఇరాన్ దాడులు చేస్తోంది. ఈ దాడుల్లో ఓ ట్యాంకర్ పూర్తిగా మునిగిపోగా, మరొకటి ధ్వంసమైంది. ఈ ఘటనలో భారతీయులు కూడా గాయపడటం ఆందోళన కలిగిస్తోంది. దుబాయ్, అబుదాబి, దోహా వంటి ప్రధాన నగరాల్లో పేలుళ్ల శబ్దాలు వినిపించడంతో ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. మరోవైపు, ఇరాన్ తన క్షిపణులతో అమెరికా యుద్ధ నౌక 'యూఎస్ఎస్ అబ్రహం లింకన్'పై దాడి చేశామని ప్రకటించుకుంది. అయితే అమెరికా సెంట్రల్ కమాండ్ ఈ వార్తలను ఖండించింది. ఇరాన్ క్షిపణులు తమ దరిదాపుల్లోకి కూడా రాలేదని కొట్టిపారేసింది. ఖమేనీ మరణం తర్వాత ఇరాన్‌లో తాత్కాలిక పాలక మండలి ఏర్పాటైంది. అయతోల్లా అలిరెజా అరాఫీని తాత్కాలిక సుప్రీం లీడర్‌గా నియమించారు. ఈ యుద్ధ ప్రభావం సామాన్యులపైనా తీవ్రంగా పడుతోంది. పాకిస్థాన్‌లోని అమెరికా కాన్సులేట్ వద్ద జరిగిన నిరసనల్లో 9 మంది మరణించారు. యుద్ధం కారణంగా గగనతలం మూసివేయడంతో విమానయాన రంగం కుదేలయ్యింది. భారత్ నుంచి వెళ్లాల్సిన 50కి పైగా ఎయిర్ ఇండియా విమానాలు, ఢిల్లీ ఎయిర్‌పోర్టులో 100కు పైగా సర్వీసులు రద్దయ్యాయి. రష్యా, చైనా ఈ దాడులను ఖండించగా... పరిస్థితి ఇంకా ఏ మలుపు తిరుగుతుందోనని ప్రపంచం ఉత్కంఠగా ఎదురుచూస్తోంది.

# డీసీసీల అధ్యక్షులకు నేడు రాహుల్ క్లాస్



హైదరాబాద్: లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ సోమవారం రాష్ట్రానికి రానున్నారు. గత పది రోజులుగా వికారాబాద్ జిల్లా అనంతగిరిలోని హరిత రిసార్ట్స్‌లో జరుగుతున్న తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షుల శిక్షణా శిబిరం ముగింపు కార్యక్రమానికి ఆయన హాజరు కానున్నారు. శిక్షణ తీసుకున్న డీసీసీ అధ్యక్షులకు పార్టీ సంస్థాగత నిర్మాణం, వారి విధులు, పార్టీ ఆలోచనల గురించి దిశానిర్దేశం చేయనున్నారు. అక్కడే రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ (పీఏసీ) సభ్యులను కలవనున్న రాహుల్ వారితో ఫొటో సెషన్‌లో పాల్గొననున్నారు. కాగా డీసీసీ అధ్యక్షుల కుటుంబ సభ్యులను కూడా ఈ శిబిరానికి ఆహ్వానించారు. వారితో కూడా మాట్లాడనున్న రాహుల్ ఫొటోలు సైతం దిగనున్నారు. వసీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, సీనియర్ మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, దామోదర రాజనర్సింహ, దుద్దిళ్ల శ్రీధర్‌బాబుతో పాటు పీఏసీ సభ్యులు, రాష్ట్ర పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, పీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్, సంగతన్ సృజన్ అభియాన్ జాతీయ ఇన్‌చార్జి చల్లా వంశీచందర్‌రెడ్డి, ఏఐసీసీ కార్యదర్శులు సంపత్‌కుమార్, విశ్వనాథన్, సచిన్ సావంత్, టీపీసీసీ శిక్షణ కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే టి.రామ్మోహన్‌రెడ్డి తదితరులు ఈ సమావేశంలో పాల్గొంటారు. ఏపీ నుంచి 41 మంది, తెలంగాణ నుంచి 36 మొత్తంగా 77 మంది డీసీసీ అధ్యక్షులు శిక్షణా శిబిరంలో పాల్గొన్నారు.

పీసీసీ వర్గాలు వెల్లడించిన షెడ్యూల్ ప్రకారం ఉదయం 7:10 గంటలకు ఢిల్లీ నుంచి బయలుదేరనున్న రాహుల్‌గాంధీ 9:20 నిమిషాలకు శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకుంటారు. సీఎం, డిప్యూటీ సీఎం, పీసీసీ చీఫ్‌లతో పాటు రాష్ట్ర ప్రభుత్వ ప్రొటోకాల్ సలహాదారు హర్కర వేణుగోపాల్‌రావు, మంత్రులు, పార్టీ నేతలు స్వాగతం పలుకుతారు. అక్కడి నుంచి ఉదయం 9:40 గంటలకు హెలికాప్టర్‌లో బయలుదేరనున్న రాహుల్‌గాంధీ 10 గంటలరే వికారాబాద్‌కు వచ్చి అక్కడి నుంచి రోడ్డు మార్గంలో హరిత రిసార్ట్‌కు చేరుకుంటారు. సాయంత్రం 4:30 గంటల వరకు శిక్షణ శిబిరంలో ఉంటారు. తిరిగి హెలికాప్టర్‌లో శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు చేరుకుని 5:30 గంటలకు ఢిల్లీ వెళ్తారు.

# దేశానికే ఆదర్శంగా అమరావతి జస్టిస్ సిటీ

(మొదటి పేజీ తరువాయి)

యూనివర్సిటీ, బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా వంటి కీలక విభాగాలన్నింటినీ ఒకే చోట ఇంటిగ్రేట్ చేస్తూ.. బెస్ట్ జుడిషయల్ సిటీని నిర్మిస్తామని తెలిపారు. ఈ బృహత్తర కార్యానికి సీజేఐ సహకారం కావాలని ఆయన కోరారు. అమరావతిలో 'నేషనల్ జుడిషియల్ అకాడమీ' ఏర్పాటు చేయాలని, ఇందుకు అవసరమైన భూములు ఇవ్వడానికి, పూర్తి సహకారం అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని సీజేఐకి విజ్ఞప్తి చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో మధ్యవర్తిత్వం ద్వారా సమస్యలను పరిష్కరించుకునే సంప్రదాయాన్ని ఈ సందర్భంగా సీఎం గుర్తుచేసుకున్నారు. తన తండ్రి కూడా గ్రామంలో పెద్దరికం వహించి, మధ్యవర్తిత్వం ద్వారా ఎన్నో సమస్యలను పరిష్కరించారని తెలిపారు. కోర్టుల్లో కేసుల భారాన్ని తగ్గించేందుకు మధ్యవర్తిత్వాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. ఇందులో భాగంగా మధ్యవర్తిత్వంతో కేసులను పరిష్కరిస్తే రూ. 10 వేలు, ఒకవేళ కేసులు పరిష్కారం కాకపోయినా రూ. 3 వేలు ప్రోత్సాహకంగా ఇస్తామని ప్రకటించారు. సత్వర న్యాయం అందడం వల్ల అభివృద్ధి కూడా వేగవంతం అవుతుందని అభిప్రాయపడ్డారు. ప్రపంచస్థాయి ప్రమాణాలతో, ప్రజల అవసరాలకు అనుగుణంగా అమరావతిని తీర్చిదిద్దుతున్నామని చంద్రబాబు పేర్కొన్నారు. ల్యాండ్ పూలింగ్ విధానంలో 29,000 మందికి పైగా రైతులు స్వచ్ఛందంగా భూములిచ్చారని, వారి త్యాగంతోనే ఈ నిర్మాణం సాధ్యమవుతోందన్నారు. పర్యావరణ హితంగా, ఆర్థికంగా బలమైన రాజధానిగా ఉండాలనే లక్ష్యంతో.. దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన బ్లూ-గ్రీన్ ఫీల్డ్ రాజధానిగా అమరావతిని అభివృద్ధి చేస్తున్నట్లు వెల్లడించారు. వికసిత్ భారత్-2047 లక్ష్యాలకు అనుగుణంగా రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తున్నామని చెప్పారు. అంతకుముందు సదస్సుకు విచ్చేసిన సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ కు సీఎం చంద్రబాబు, ఏపీ హైకోర్టు చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సుప్రీంకోర్టు, హైకోర్టు న్యాయమూర్తులు, పలువురు సీనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.




# బీసీలు 42 శాతం రిజర్వేషన్లు సాధించాలి: ప్రొఫెసర్ కోదండరాం





**ఖమ్మం( ప్రభాత సూర్య ప్రతినిధి):** బీసీలు 42 శాతం రిజర్వేషన్లు సాధించాలి 42 శాతం బీసీ రిజర్వేషన్ అనేది న్యాయమైన డిమాండ్ అని తెలంగాణ జన సమితి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం అన్నారు.తెలంగాణ జన సమితి పార్టీ ఖమ్మం కమిటీ ఆధ్వర్యంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని ఖమ్మం నగరంలోని స్థానిక టీటీడీసీ భవన్లో జరిగిన బీసీ సదస్సుకు తెలంగాణ జన సమితి పార్టీ అధినేత ప్రొఫెసర్ కోదండరాం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కోదండరాం మాట్లాడుతూ ఎక్కువ జనాభా కలిగి వెనుకబడిన బీసీ వర్గాలకు రిజర్వేషన్ కల్పించడం ద్వారా వారు ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా అభివృద్ధి చెందటానికి బీసీ రిజర్వేషన్ అనేది దోహదపడుతుందని భారత రాజ్యాంగం ప్రతిపాదించిన ప్రజాస్వామ్యం ప్రాతినిధ్య ప్రజాస్వామ్యం కానీ మెజారిటీగా ఉన్న వర్గాలు సామాజిక ఆర్థిక రంగాలలో పేర్కొని పోయిన అసమానతల కారణంగా ఇప్పటికీ చట్టసభల్లో పాలనలో న్యాయ సమ్మతమైన ప్రాతినిధ్యాన్ని పొందలేకపోయారని ఈ అన్యాయాన్ని సరిదిద్దే బాధ్యతను రాజ్యాంగం పాలకులకు ఇచ్చిందని గుర్తు చేశారు.కేంద్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ను 9వ షెడ్యూల్లో చేర్చి పార్లమెంటులో బిల్లును ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశ అనంతరం భూదాన్ భూమిని పరిశీలించారు. భూదాన్ భూమిలో ఇల్లు కూల్చివేసిన బాధితులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు.సుప్రీంకోర్టు గైడ్లైన్స్ ప్రకారం ప్రతి వ్యక్తికి సొంత ఇల్లు అనేది స్వేచ్ఛ హక్కు అని ఆ హక్కును హరించే అధికారం ఎవరికి లేదని ప్రభుత్వ అధికారులు భూదాన్ బాధితులకు సమాచారం లేకుండా అకస్మాత్తుగా ఖాళీ చేయించడం అనేది సరైనది కాదని భూదాన్ బాధితుల సమస్యలపై త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో కలిసి చర్చిస్తానని భూదాన్ బాధితులకు హామీ ఇచ్చారు.భూధాన్ సమస్యపై కలసి వచ్చే శక్తులను బాధితులను కలుపుకొని జిల్లా పార్టీ ఆధ్వర్యంలో ఒక కమిటీని ఏర్పాటు చేసి ఆ కమిటీ భూధాన్ సమస్యపై విధి విధానాలను సేకరించిన తర్వాత అందరూ కలిసి ముఖ్యమంత్రి కి కలిసి మెమొరండం ఇద్దామని ఆ కమిటీ బాధ్యతలను జిల్లా పార్టీ అధ్యక్షులు షేక్ సర్దార్ హుస్సేన్ ప్రధాన కార్యదర్శి జంగిపల్లి రవి ముందుండి ఈ సమస్యపై పోరాడి భూదాన్ బాధితులకు అండగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి నిజ్జన రమేష్ టీఎన్జీవో జిల్లా మాజీ అధ్యక్షులు కూరపాటి రంగరాజు తెలంగాణ జన సమితి పార్టీ సీనియర్ నాయకులు నూనె భాస్కరరావు ఫీట్ల స్వర్ణకుమార్ షేక్ మహబూబ్ పాషా సామాజిక ఉద్యమం నేత స్పర్శ భాస్కర్ చిర్రా రవి కళాకారులు గాయకులు షేక్ ఫక్రుద్దీన్ పమ్మి రవి అడ్వకేట్ నజీమా లోడంగి సత్యనారాయణ నాయి బ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు జగదీష్ దేవల్ల నాగేశ్వరరావు బీసీ ఫెడరేషన్ కులాల రాష్ట్ర అధ్యక్షులు షేక్ సయ్యద్ బాషా సంతోష్ ఉల్లంగి పద్మ లక్ష్మణాచారి జానీ బేగం పోలూరి రాము బీసీ సంఘాల నాయకులు వివిధ పార్టీల బీసీ నాయకులు పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ లో దొరికిన 281మంది పై కేసులు.....



**సైబరాబాద్ లో వీకెండ్--స్పెషల్ డ్రంక్ ఢ డ్రైవ్:** శేరిలింగంపల్లి ప్రభాత సూర్య : సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వీకెండ్ స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ లో భాగంగా సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారని సబరాబాద్ ట్రాఫిక్ డిసిపి × రంజన్ రతన్ కుమార్ తెలిపారు. ఈ డ్రైవ్లో భాగంగా 281 మందిని అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేశారు.224 ద్విచక్ర వాహనదారులు,08 ఆటోలు,42 కార్లు, 07 హెవీ వాహనదారులపై కేసులు నమోదయ్యాయి. బ్లడ్ ఆల్కహాల్ కాన్సన్ట్రేషన్ (బిఎసి) ఆధారంగా కేసులను వర్గీకరిస్తే --- 246మంది 36 ఎం జీ/100 ఎంఎల్ నుంచి 200 ఎం జీ/100 ఎంఎల్ మధ్య,19 మంది 201 ఎం జీ/100 ఎంఎల్ నుంచి 300 ఎం జీ/100 ఎంఎల్ మధ్య,16 మంది 301 ఎం జీ/100 ఎంఎల్ నుంచి 550 ఎం జీ/100 ఎంఎల్ మధ్య ఆల్కహాల్ సేవించి పట్టుబడ్డారు. వీరందరినీ చట్టపరంగా కోర్టుకు హాజరుపర్చనున్నట్లు సంబంధిత పోలీసులు అధికారులు తెలిపారు. మద్యం సేవించి డ్రైవింగ్ చేయటం తీవ్రమైన నేరమని సైబరాబాద్ పోలీసులు పునరుద్ఘాటించారు. మద్యం మత్తులో వాహనం నడిపి ప్రమాదానికి కారణమైతే, భారతీయ న్యాయ సంహిత --2023లోని సెక్షన్ 105 (కల్పబుల్ హోమిసైడ్ నాట్ అమౌంటింగ్ టు మర్డర్) కింద కేసు నమోదు చేస్తామని తెలిపారు. ఈ నేరానికి గరిష్ట శిక్ష 10 ఏళ్ల జైలు, జరిమానా విధించే అవకాశం ఉంది. గత వారం (23.02.2026--28.02.2026) లో మొత్తం 218 డ్రంక్ డ్రైవింగ్ కేసులను కోర్టులు పరిష్కరించాయి.వీరిలో13 మందికి జరిమానా, జైలు శిక్ష,05 మందికి జరిమానా, సోషల్ సర్వీస్,200 మందికి జరిమానా విధించబడినట్లు ట్రాఫిక్ పోలీస్ అధికారులు తెలిపారు.

## దశదిన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

### మొగుదాల స్వామి గౌడ్ కి నివాళులర్పించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



**చౌటుప్పల్,మార్చి 01, ప్రభాత సూర్య:** చౌటుప్పల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు మొగుదాల రమేష్ గౌడ్ తండ్రి, చౌటుప్పల్ పురపాలక చైర్ పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ మామ మొగుదాల స్వామి గౌడ్ దశదినకర్మ వలిగొండ రోడ్లోని ఎస్ ఏం రెడ్డి ఫంక్షన్ హాల్లో ఆదివారం నిర్వహించగా ఈ సందర్భంగా మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పాల్గొని మొగుదాల స్వామి గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థించారు. వారితోపాటు కౌన్సిలర్లు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,వివిధ గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,కుటుంబ సభ్యులు,బంధువులు, అధిక సంఖ్యలో పాల్గొని స్వామి గౌడ్ చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు.

# ఎన్ ఎస్ యు ఐ జాతీయ అధ్యక్షుడి ప్రమాణ స్వీకారం

### కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ నాయకుడు గొల్ల జాన్




**కూకట్ పల్లి, మార్చి 01 (ప్రభాత సూర్య):** భారత జాతీయ కాంగ్రెస్ అనుబంధ విద్యార్థి విభాగం నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా నూతన జాతీయ అధ్యక్షులు వినోద్ జాఖర్ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఢిల్లీలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జాతీయ కోఆర్డినేటర్ మన్నె జీవన్, తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వర్ధన్, సంయుక్త కార్యదర్శి కుందన్ యాదవ్, గద్వాల అధ్యక్షుడు వెంకటేష్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు రిత్విక్ రెడ్డి, సాయి కిరణ్, విద్యార్థి నాయకులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా గొల్ల జాన్ మాట్లాడుతూ విద్యార్థుల కోసం అహర్నిశలు శ్రమిస్తున్నటువంటి ఎన్ ఎస్ యు ఐ జాతీయ అధ్యక్షులుగా వినోద్ జాఖర్ ని ఎన్నుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అంతేకాకుండా రాబోవు రోజుల్లో మరింత విస్తృతంగా జాతీయ స్థాయి నుండి, గ్రామస్థాయి వరకు ఎన్ ఎస్ యు ఐ నీ బలోపేతం చేయడానికి వారికి అన్ని విధాలుగా తెలంగాణ నుండి అండగా ఉంటామని తెలియజేశారు.మీ నాయకత్వంలో జాతీయస్థాయిలో ఎన్ ఎస్ యు ఐ మరింత బలోపేతం కావాలని, తెలంగాణలో గ్రామస్థాయిలో ఎన్ ఎస్ యు ఐ ని బలోపేతం చేసి రాహుల్ గాంధీ ని ప్రధాని చేయడమే లక్ష్యంగా ముందుకు పోవాలని తెలిపారు.




## లింగోజిగూడెం జడ్పీహెచ్ఎస్ లో సీసీ కెమెరాల ఏర్పాటు

### తోర్పునూరి శ్రీకాంత్ గౌడ్, కళ్లెం దయాకర్ రెడ్డి

**చౌటుప్పల్,మార్చి 01, ప్రభాత సూర్య :** చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని లింగోజిగూడెం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో సీసీ కెమెరాలను యువజన కాంగ్రెస్ నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు తోర్పునూరి శ్రీకాంత్ గౌడ్, చౌటుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కళ్లెం దయాకర్ రెడ్డి ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పాఠశాల ఆవరణలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా నిరోధించడమే కాకుండా, విద్యార్థులు, సిబ్బంది భద్రతను మరింత బలోపేతం చేయాలనే ఉద్దేశంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, ఉపాధ్యాయులు మాధవ రెడ్డి, చౌటుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బండమీది వెంకటేష్, గూడూరు శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశ వేడుకలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ మాదాపూర్ డివిజన్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్....



**కొండాపూర్ ప్రభాత సూర్య :** కొండాపూర్ డివిజన్ పరిధిలోని రాఘవేంద్ర కాలనీలో జరిగిన పెరుక రమేష్ పటేల్ గృహప్రవేశ వేడుకలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ మాదాపూర్ డివిజన్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్. మరియు మధుసూదన్ రెడ్డి. ఈ సందర్భంగా వారు నూతన గృహ ప్రవేశం చేసిన కుటుంబ సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఘనంగా మునుగోడు నియోజకవర్గం బ్రాహ్మణ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చండీ హోమం మరియు పరాభవ నామ పంచాంగ ఆవిష్కరణ





ప్రభాత సూర్య స్థానిక అయ్యప్ప దేవాలయంలో మునుగోడు నియోజకవర్గ బ్రాహ్మణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు చిరువెల్లి ప్రవీణ్ శర్మ ఆధ్వర్యంలో చండీ హోమం మరియు పరాభవ నామ సంవత్సర ఆవిష్కరణ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో వచ్చిన భక్తులకు అన్న ప్రసాద వితరణ కూడా జరిగింది మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు ప్రవీణ్ శర్మ మాట్లాడుతూ చండూరు పట్టణ ప్రజల అభివృద్ధి ఆకాంక్షల కోసం చండీ హోమం చేశామని అదే విధంగా రాష్ట్రంలోని ప్రజలందరూ కూడా సుఖసంతోషాలతో ఉండాలని ఈ హోమం చేశామని వారు పేర్కొన్నారు ఈ యొక్క కార్యక్రమానికి సహకరించిన దాతలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతూ వారందరికీ మంత్రోచ్చారణ మధ్య ఆశీర్వచనాలు బ్రాహ్మణులందరూ అందజేశారు ఈ కార్యక్రమంలో మునుగోడు బ్రాహ్మణ వెల్ఫేర్ అధ్యక్షుడు చిరువెల్లి ప్రవీణ్ శర్మ, ప్రధాన కార్యదర్శి మాడ పాపయ్య భాస్కర్ శర్మ,వేమవరపు వెంకటరమణ శర్మ, గౌరవ సలహాదారులు హరికృష్ణ శర్మ, అజయ్ శర్మ మరియు డాక్టర్ కోడి శ్రీనివాసులు అరుణదంపతులు, ఎత్తపు మధుసూదన్ రావు దంపతులు, సోమ నరసింహా దంపతులు తదితరులు పాల్గొన్నారు



## అంబేద్కర్ ఆశయ సాధనలో వారి స్ఫూర్తితో పని చేస్తాను

**మిర్యాలగూడ మార్చి 1:- (ప్రభాత సూర్య) :** మాడ్గులపల్లి మండలం భీమనపల్లి గ్రామంలో ఆదివారం నూతనంగా ప్రతిష్టించిన భారత రాజ్యాంగ నిర్మాత డా బిఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ మహోత్సవంలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల సమాజానికి సామాజిక న్యాయం జరగాలని, వారు రచించిన రాజ్యాంగం సాక్షిగా తెలంగాణ రాష్టంలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు సామాజిక న్యాయం చేస్తూ వారి స్ఫూర్తి తో పరిపాలన కొనసాగిస్తుందన్నారు. ఒక శాసనసభ్యుడిగా అన్ని వర్గాలకు సమన్యాయం చేస్తూ అంబేద్కర్ ఆశయ సాధనలో పనిచేస్తానన్నారు. కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఐద్వా ఆధ్వర్యంలో సభ్యత నమోదు కార్యక్రమం



**మిర్యాలగూడ మార్చి 1:- (ప్రభాత సూర్య) :**భారత ప్రజా తంత్ర సమాఖ్య (ఐద్వా) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మిర్యాలగూడలో ఆదివారం సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. సీతారాంపురంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా అధ్యక్షులు పోలబోయిన వరలక్ష్మి, జిల్లా సహాయ కార్యదర్శి పాదూరు గోవర్ధన మిర్యాలగూడ టూ టౌన్ కార్యదర్శి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నప్పటికీ మహిళలను రెండో తరగతి పౌరురాలుగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చూస్తున్నారని మహిళలకు పని చేసే చోట భద్రత కల్పించాలని వారు అన్నారు. కార్యక్రమంలో ఐద్వా జిల్లా కమిటీ సభ్యులు ఒన్ టౌన్ అధ్యక్షులు కొంపెల్లి కౌసల్య ఐద్వా నాయకులు గార్లపాటి దీప, మమత, భారతమ్మ పాల్గొన్నారు.

## జిల్లాలో విస్తృత డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు మద్యం సేవించి పట్టుబడ్డ 11 మంది పై కేసులు నమోదు

### మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవు - రాజశేఖర్ రాజు మిర్యాలగూడ డిఎస్పీ



**ప్రభాత సూర్య మాడుగులపల్లి మండల (మార్చి 01)ప్రతినిధి :** నల్లగొండ జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు మిర్యాలగూడ సబ్ డివిజన్ పరిధిలో విస్తృత డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించబడ్డాయి. అద్దంకి- నార్కట్పల్లి మాడుగులపల్లి టోల్ ప్లాజా వద్ద మిర్యాలగూడ డిఎస్పీ రాజశేఖర్ రాజు ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి గత 48గంటలుగా ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. మిర్యాలగూడ రూరల్ సీఐతో పాటు నలుగురు ఎస్ఐలు, పోలీసు సిబ్బంది సమన్వయంతో భారీ వాహనాలు అయిన లారీలు, కంటైనర్లు, ట్రక్కులను లక్ష్యంగా చేసుకుని డ్రైవర్లకు డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు. మొత్తం 3,150 మంది డ్రైవర్లను తనిఖీ చేయగా, వారిలో 11 మంది మద్యం సేవించి వాహనాలు నడుపుతున్నట్లు గుర్తించారు. సంబంధిత చట్టాల ప్రకారం కేసులు నమోదు చేసి, వారి వాహనాలను సీజ్ చేశారు. నిందితులను కోర్టులో హాజరుపరచనున్నట్లు వెల్లడించారు.ఈ సందర్భంగా డిఎస్పీ రాజశేఖర్ రాజు మాట్లాడుతూ, మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల అమాయకుల ప్రాణాలు ప్రమాదంలో పడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించడం కోసం జిల్లాలో నిరంతరంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు కొనసాగుతాయని తెలిపారు.భారీ వాహనాల డ్రైవర్లు దీర్ఘకాల ప్రయాణాలు చేసే సమయంలో మద్యం సేవించడం ప్రమాదాలకు దారితీస్తుందని, ఇది చట్టరీత్యా నేరమని స్పష్టం చేశారు. మద్యం సేవించి వాహనం నడిపితే కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.జిల్లాలో రోడ్డు భద్రత పట్ల పోలీసులు కట్టుబడి ఉన్నారని, వాహనదారులు బాధ్యతాయుతంగా వ్యవహరించి ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ చేసిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి





**మాడుగులపల్లి, మార్చి 01 ( ప్రభాత సూర్య) ప్రతినిధి:** మండలంలోని చర్లగూడెం గ్రామంలో అంబేద్కర్ యూత్ కమిటీ సభ్యులు గడ్డం మారయ్య, సిఆర్పిఎఫ్ కానిస్టేబుల్ మీసాల రమేష్ మరియు దాతల సహకారంతో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి చేతుల మీదుగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. గ్రామంలో ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలు, యువకులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించే అవకాశం కలగడం తనకు గొప్ప గౌరవమని అన్నారు. అంబేద్కర్ ఆలోచనలు సమాజానికి దిశానిర్దేశం చేస్తాయని, సమానత్వం, న్యాయం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. యువత ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టి సమాజాభివృద్ధికి కృషిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాల మహానాడు జాతీయ అధ్యక్షులు తాళ్లపల్లి రవి, సామాజికవేత్త అంబేద్కర్ వాది డాక్టర్ జాడీ రాజు, షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు మాడుగుల శ్రీనివాస్, మాల మహానాడు నల్గొండ జిల్లా అధ్యక్షులు బొప్పని నగేష్, సర్పంచ్ కొండేటి జలంధర్, ఆదిమళ్ళ జానకిరాములు, కొండ్ర మహేష్, సాలయ్య, కట్ట సాలయ్య, బొప్పాని మధు, అశోక్, రవి, మీసాల రాంబాబు, 4వ వార్డ్ మెంబర్ బొంత రాము, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గాదే శ్రీనివాసరెడ్డి త్యాగం మార్గదర్శనీయం

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి



**మిర్యాలగూడ, మార్చి 1:-( ప్రభాత సూర్య):** ప్రజల హక్కుల కోసం నిరంతర పోరాటమే మార్గమని ఆదర్శంగా నిలిచిన వ్యక్తి శ్రీనివాస్ రెడ్డి అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి సభ్యులు, ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి తెలిపారు. ఆదివారం శ్రీనివాస్ రెడ్డి 44వ వర్ధంతి సందర్భంగా ఆయన స్థూపం వద్ద జరిగిన సభలో మాట్లాడారు. ఈ సందర్భంగా పట్టణంలో ఎర్రజెండాలతో ర్యాలీని శ్రీనివాస్ రెడ్డి స్తూపం వరకు నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాల సమర్పించి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా రంగారెడ్డి మాట్లాడుతూ పేదలకు భూమి పంచాలనే న్యాయమైన డిమాండ్‌తో జరిగిన భూ పోరాటాల్లో భూస్వామ్య కాంగ్రెస్ గుండాల చేతిలో ప్రాణత్యాగం చేసిన గాదే శ్రీనివాసరెడ్డి త్యాగస్ఫూర్తిని స్మరించుకుంటూ, ఆయన చూపిన పోరాట మార్గంలో ముందుకు సాగాలన్నారు.భూమి హక్కులు, కార్మిక, రైతుల హక్కుల సంక్షేమం కోసం సాగిన ఉద్యమాలు ప్రజా చరిత్రలో ప్రత్యేక స్థానం సంపాదించాయని అటువంటి పోరాట స్ఫూర్తి మార్గాన్ని మనకు చూపించిన గాదే శీనన్న నేటి యువతరానికి ఆదర్శమని తెలిపారు . మిర్యాలగూడలో సిపిఎం నిర్మాణాన్ని మరింత బలోపేతం చేసి, గ్రామ స్థాయి నుంచి పట్టణ స్థాయి వరకు ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలపై రాజీ లేని పోరాటాలు నిర్వహించి సంఘటిత శక్తిగా నిలవాలన్నారు. ఇదే సమయంలో ప్రజా వ్యతిరేక విధానాలు అమలు చేస్తున్న పాలకవర్గాలపై రాజీలేని ప్రజాస్వామ్య పద్ధతుల్లో పోరాటం నిర్వహించాలన్నారు.ధరల పెరుగుదల, నిరుద్యోగం, పేదవారు నివసిస్తున్న ఇండ్లపై, భూములపై అభివృద్ధి పేరుతో ప్రభుత్వాలు చేస్తున్న దాడుల వంటి సమస్యలపై ప్రజలను చైతన్యపరచి, విస్తృత ఐక్యతతో ఉద్యమాలను చేపట్టాలని వారు పిలుపునిచ్చారు.గాదే శ్రీనివాసరెడ్డి త్యాగాన్ని స్ఫూర్తిగా తీసుకొని, వర్గ పోరాటాలను, సామాజిక న్యాయం సాధన కోసం ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేషన్న, గాదె శీనన్న సహచారిని సిపిఎం సీనియర్ నాయకురాలు గాదే పద్మమ్మ వారి కుమారుడు గాదె ప్రభాకర్ రెడ్డి, సిపిఎం ఒన్ టౌన్ టూ టౌన్ కార్యదర్శులు మల్లు గౌతంరెడ్డి, భావండ్ల పాండు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎం.రవినాయక్, రాగిరెడ్డి మంగారెడ్డి, రెమడాల పరశురాములు, రొండి శ్రీను, చౌగాని సీతారాములు, పోలేబోయిన వరలక్ష్మి, నాయకులు పిల్లుట్ల సైదులు, పాదురి గోవర్ధన, కన్నకంటి రామకృష్ణ, కందుకూరి రమేష్ బాబు, కోడిరెక్క మల్లయ్య, వీరాచారి, పాల్వాయి రామ్రెడ్డి, కరీం, దేశిరామ్, సైదా నాయక్, జగన్, క్రాంతి, వస్కుల సూర్యం, కరీమున్నిసా పాల్గొన్నారు.

## వృత్తిలో నిబద్ధత గల వ్యక్తి తుమ్మలపల్లి వెంకటరెడ్డి



### ఇంటలిజెంట్ డిపార్ట్మెంట్ ఎస్పీ శ్రీనివాసులు

నల్లగొండ ప్రభాత సూర్య : వృత్తిలో నిబద్ధత గల వ్యక్తి అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ తుమ్మలపల్లి వెంకటరెడ్డి అని ఇంటెలిజెంట్ డిపార్ట్మెంట్ ఎస్పీ ఎం శ్రీనివాసులు అన్నారు.ఇటీవల రిటైర్డ్ అయిన తుమ్మలపల్లి వెంకటరెడ్డి సన్మాన సభను పట్టణంలోని పోలీస్ ఆడిటోరియంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంకటరెడ్డి అనేక సంవత్సరాలుగా కష్టపడి పనిచేస్తూ ముందుకు వచ్చారని అన్నారు. ఆయన రిటైర్డ్ అయిన తర్వాత కూడా ఆయన సేవలు సమాజానికి అందించాలన్నారు.అనంతరం వెంకటరెడ్డిని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గోపిరెడ్డి ,జిల్లా అధ్యక్షులు జయరాజ్ ,తుమ్మలపల్లి వెంకటరెడ్డి సతీమణి లక్ష్మి , డిపార్ట్మెంట్స్ ఉద్యోగులు ,బంధువులు ,మిత్రులు పాల్గొన్నారు.

## హత్నూర మండలంనుండి బిజెపిపార్టీలో భారీ చేరికలు



**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి మార్చి 01:** సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని సాదులనగర్ గ్రామం నుండి బీజేపీ పార్టీలో బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల నుండి భారీగా చేరారు. వారిని మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించరు. ఈ సందర్భంగా ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షించి బిజెపి పార్టీలో చేరుతున్నారని ఆయన తెలిపారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి అభివృద్ధి పనులలో కేంద్ర నిధులు ఉన్నాయని ఆయన అన్నారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం మాత్రం కేంద్రం నుండి ఒక్క రూపాయి కూడా రావడం లేదని లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని ఆయన తెలిపారు. రైల్వేలు, హైవే రోడ్లు, ఉపాధి హామీ పథకం ద్వారా సిసి రోడ్లు, మెడికల్ కాలేజీలు, పల్లె ప్రకృతి వనాలు, రైతులకు 12 వేల రూపాయల పంట సహాయం, పేదలకు ఐదు కిలోల బియ్యం లాంటి ఎన్నో పథకాలు కేంద్ర ప్రభుత్వం ద్వారా తెలంగాణకు అందుతున్న రాష్ట్ర ప్రభుత్వం మాత్రం కేంద్ర ప్రభుత్వం నుండి అందుతున్న సదుపాయాలు మాత్రం గుండు సున్నా అని అనడం సరైన పద్ధతి కాదని ఆయన హెచ్చరించారు. అందుకే తెలంగాణలో బిజెపి పార్టీలో భారీ చేరికలు జరుగుతున్నాయని ఎంపీ రఘునందన్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా అధ్యక్షుడు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్, బిజెపి సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు రాజమల్లారెడ్డి, బీజేపీ హత్నూర మండల అధ్యక్షులు నాగప్రభు గౌడ్ , చందాపూర్ సర్పంచ్ రామరాజు, సాధు నగర్ గ్రామానికి చెందిన గడ్డం రామరాజు,బాన్సువాడ బిక్షపతి, మణి గౌడ్, మాచునూరి దుర్గాప్రసాద్,పీట్ల శివసాయి, శ్రీకృష్ణ,సతీష్,అంకుశ్,బాలాజీ, సునీల్,వెంకటేష్, అనిల్, మధు అఖిల్, అనిల్,బిక్షపతి, లక్ష్మణ్,నవీన్, నరేష్,నితీష్,లక్ష్మణ్, ప్రవీణ్, రాజేష్,వెంకటేష్,గణేష్,రవి, అజయ్ ,నిఖిల్ తదితరులు పార్టీలో చేరారు.

# విజయవంతంగా ముగిసిన మెకానికల్ బాజా సే ఇండియా

## 2026 ఫైనల్ రేసింగ్ బగ్గిల పోటీలు...







**ప్రభాత సూర్య నర్సాపూర్ మార్చి01:** మెదక్ జిల్లా నర్సాపూర్ లోని బి వి రాజు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (బీవీఆర్ఐటీ), ఇంజనీరింగ్ కళాశాలలో గత నాలుగు రోజులుగా జరిగిన "ఈ బాజా సే ఇండియా 2026బగ్గిల పోటీలు" ఆదివారం విజయవంతంగా ముగిశాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యా అతిధిగా మెదక్ జిల్లా అడిషనల్ సూపరింటెండెంట్ అఫ్ పోలీస్ సి.ఎస్. మహేందర్ హాజరై ఆయన మాట్లాడుతూ బాజా సే ఇండియా పోటీలలో పాల్గొంటున్న టీమ్స్ కి అభినందనలు తెలియచేశారు. విద్యార్థులు సంతోషముగా క్రీడా స్ఫూర్తి ప్రదర్శించాలని చెప్పారు. అనంతరం పోటీలను పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రటరీ ఆదిత్య విస్సం జాయింట్ సెక్రటరీ సాయి సుమంత్ పాల్గొన్నారు. మాట్లాడుతూ దక్షిణ భారతదేశంలో ఇటువంటి పోటీలు నిర్వహిందం ప్రథమమని అటువంటి పోటీలు 2024, 2025, 2026 వరుసగా మూడు సార్లు నిర్వహించబడిన ఘనత తమ ఇంజనీరింగ్ కాలేజీకి చెందుతుందని చెప్పారు. పోటీలలో పాల్గొంటున్న విద్యార్థులకు అల్ ది బెస్ట్ చెప్పటం జరిగింది .బహుమతుల ప్రధాన కార్యక్రమంలో ఇంజనీరింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ సంజయ్ దూబే ప్రధానఉపన్యాసంలో మాట్లాడుతూ తమ కళాశాలలో జాతీయ స్థాయి పోటీలు బాజా పోటీలు నిర్వహించటం యిది మొదొవసారి అని మా శ్రీ విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ చెర్మన్ కె వి విష్ణురాజు దూరదృష్టి కోర్ ఇంజనీరింగ్ యొక్క ప్రాధాన్యతను తెలిపేందుకు ఉద్యోగ అవకాశాలు విద్యార్థులకు పుష్కలంగా వచ్చేందుకు నిరంతరం పరితపిస్తారని ఆయన ఆలోచన రూపమే నేటి ఈ భారీ ఖర్చుతో కూడిన పోటీలు నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి అతిధిగా మహేష్ బాబు, మేనేజింగ్ డైరెక్టర్, ఒలెక్ట్రా , పాల్గొన్నారు. డాక్టర్ జి నాగరాజన్, ప్రెసిడెంట్ సే ఇండియా, షుహే కోయెన్, బి 2 బి అమ్మకాలు మరియు మార్కెటింగ్ సలహాదారుడు హెచ్ఐపిపి,విశిష్ట అతిధిగా శ్రవణ్ కుమార్, టెరిటరీ మేనేజర్ రిటైల్, భారత్ పెట్రోలియం పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ అన్ని టీమ్స్ కు అభినందనలు చెప్పారు. ఈ పోటీలకు పైన చెప్పిన వారి సహాయం, తోడ్పాటు మరువలేమని వారి సహాయంతో ఈ కార్యక్రమాన్ని చాల చక్కగా నిర్వహించామని ముఖ్యంగా బి వి రాజు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా



నిర్వహించడానికి చాలా అద్భుతమైన సహాయం తోడ్పాటు అందించిందని బాలరాజ్ సుబ్రమణియన్, బాజా సే ఇండియా చైర్మన్ ఆర్గనైజింగ్ కమిటీ, డాక్టర్ కె.సి.వోరా, బాజా సే ఇండియా సలహాదారు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియపరిచారు. ఎం బాజా సే ఇండియా కన్వీనర్ అలీ సయ్యద్, జాయింట్ కన్వీనర్ డాక్టర్ వేముల మురళికృష్ణ, ప్రొఫెసర్ అఫ్ మెకానికల్ ఇంజనీరింగ్ బి వి రాజు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నర్సాపూర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి దేశ వ్యాప్తంగా 11 రాష్టాల నుండి 1500 వందల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారని తెలియపరిచారు. మొత్తం 51 బగ్గీలు రెజిస్ట్రర్ చేసుకోగా చివరి పోటీ సమయానికి 32 బగ్గీలు మాత్రమే అర్హత సాధించాయని తెలిపారు . మహారాష్ట్ర నుండి 13 టీమ్స్, తమిళనాడు నుండి 9 టీమ్స్, ఆంధ్రప్రదేశ్ నుండి 4 టీమ్స్, కర్ణాటక నుండి 4 టీమ్స్, కేరళ నుండి 4 టీమ్స్, తెలంగాణ నుండి 4 టీమ్స్, ఝార్ఖండ్ నుండి 2 టీమ్స్, మధ్యప్రదేశ్ నుండి 2 టీమ్స్, ఢిల్లీ, హరియాణా, పంజాబ్ నుండి ఒక్కొక్క టీమ్స్ పాల్గొన్నాయని తెలిపారు.

### ఈ ఉత్కంఠ పోటీలలో విజేతలు:

01. మొదటి బహుమతి : డాక్టర్ విశ్వనాథ్ కరద్ ఏం ఐ టి వరల్డ్ పీస్ యూనివర్సిటీ, పూణె, బహుమతి నగదు రూ. 150000/- గెలుపొందింది.

02. రెండవ బహుమతి: కే ఎల్ ఈ సాంకేతిక విశ్వవిద్యాలయం, కర్ణాటక, నగదు బహుమతి రూ. 100000/- గెలుపొందారు. 03. మ ు ా డ వ బహుమతి: డివై పాటిల్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ, కొల్హాపూర్, , నగదు బహుమతి రూ. 75000/- 04. వాహన స్థిరత్వానికి రెండవ బహుమతి ఆంధ్రప్రదేశ్లోని భీమవరం శ్రీ విష్ణు ఇంజనీరింగ్ ఫర్ ఉమెన్ కళాశాలకు దక్కింది. బహుమతి నగదు రూ. 20,000/ 05. వాహన తయారీ ఎక్సలెన్స్ అవార్డు మొదటి బహుమతి ఆంధ్రప్రదేశ్లోని భీమవరంలోని విష్ణు ఇంజనీరింగ్ ఫర్ ఉమెన్ కళాశాలకు నగదు బహుమతి రూ. 40,000/ అందుకున్నారు.

06. వెహికల్ కంప్యూటర్ ఎయిడెడ్ ఇంజనీరింగ్ అవార్డు మొదటి బహుమతి ఆంధ్రప్రదేశ్లోని భీమవరంలోని విష్ణు ఇంజనీరింగ్ ఫర్ ఉమెన్కు దక్కింది. బహుమతి నగదు రూ. 30,000. 07వ బహుమతి.

బి వి రాజు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నుండి డాక్టర్ ముత్తు లాగు బాజా సే ఇండియా 2026 ద్రోణాచార్య అవార్డు గ్రహీత గా ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో మనోనీత్ సింగ్ , అడ్వైసర్ అఫ్ విష్ణు మోటార్ స్పోర్ట్స్, శ్రీ విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ డ్ స్టాటిక్ అండ్ డైనమిక్ ఈవెంట్ కోఆర్డినేటర్స్ డాక్టర్ కె రాయుడు, డాక్టర్ సి హెచ్ .మధుబాబు, డాక్టర్ డి వి రాజు మెకానికల్ ప్రొఫెసర్ అఫ్ ది ఈవెంట్ ఆర్గనైజర్, డాక్టర్ వరుణ్ హెడ్ మెకానికల్ ఇంజనీరింగ్ అఫ్ బివిఆర్ఐటి పాల్గొన్నారు. బివి రాజు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రిన్సిపల్ డాక్టర్ సంజయ్ దూబే, డైరెక్టర్ డాక్టర్ లక్ష్మి ప్రసాద్, బాలాజీ సుబ్రమణ్యం, చెర్మన్, ఆర్గనైజింగ్ కమిటీ, డాక్టర్ కె.సి.వోరా, బాజా సే ఇండియా సలహాదారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. యంబాజా సే ఇండియా పోటీలు సజావుగా సాగేందుకు బివి రాజు ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజినీరింగ్ కళాశాల యాజమాన్యం మేనేజర్, బి బాపిరాజు , అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ టిఎల్ఎన్ సురేష్ వీరు నిరంతరం కృషి వలన ఈ ప్రోగ్రాం విజయవంతమైనదని తెలిపారు.



## చత్రపతి శివాజీ విగ్రహాన్ని ఆవిష్కరించిన- మంత్రి కోమటిరెడ్డి

**చామకూరి శంకర్ గౌడ్**

నల్గొండ ప్రభాత సూర్య: చత్రపతి శివాజీ మహారాజ్ వీరత్వానికి, పౌరుషానికి ప్రతీక అని రాష్ట్ర రోడ్లు,భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారు అన్నారు. ఆదివారం నల్గొండ మండలం రాములబండ గ్రామంలో శ్రీ సీతారామచంద్ర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల రథోత్సవం కార్యక్రమంలో పాల్గొన్నారు అనంతరం ఆయన గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన చత్రపతి వీర శివాజీ మహారాజ్ విగ్రహాన్ని ఆవిష్కరించారుఈ సందర్భంగా మాట్లాడుతూ యువత కలసికట్టుగా గ్రామ అభివృద్ధికి పాటుపడాలన్నారు ఈ సందర్భంగా శివాజీ విగ్రహ ఏర్పాటు స్థలదాత పల్లె సుగుణమ్మ, విగ్రహ దాత వంగాల కిరణ్ కుమార్ గౌడ్, చత్రపతి శివాజీ కమిటీని అభినందించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్, నల్గొండ మాజీ మున్సిపల్ చైర్మన్ బురి శ్రీనివాస్ రెడ్డి, నల్లగొండ మాజీ జెడ్పిటిసిలు గుమ్ముల మోహన్ రెడ్డి, వంగూరు లక్ష్మయ్య , మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్ , సర్పంచ్ చామకూరి శంకర్ గౌడ్, బొబ్బలి ప్రకాష్ రెడ్డి,చత్రపతి శివాజీ కమిటీ చైర్మన్ గూడూరి ఉమారెడ్డి, వైస్ చైర్మన్ బొంత వెంకన్న, కార్యదర్శి పల్లె వెంకట్ రెడ్డి, కోశాధికారి బొబ్బలి నరసింహారెడ్డి, వరికుప్పల రాజు, కృష్ణంరాజు,మహేష్, బొబ్బలి వెంకట్ రెడ్డి,పల్లె కృష్ణారెడ్డి, బొబ్బలి గణేష్ రెడ్డి, చామకూరి రామయ్య, మాజీ ఎంపిటిసి చిలక రాజు బిక్షం,బొబ్బలి గణేష్ రెడ్డి, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామస్తులుపాల్గొన్నారు.

## ఘనపూర్ మల్లన్న జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే జిఎంఆర్

**మల్లన్న స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ చల్లగా ఉండాలి**





**పటాన్చెరు మార్చ్ 1 ప్రభాత సూర్య:** మండలం లోని మల్లన్న స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించినట్లు పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ముత్తంగి డివిజన్ పరిధిలోని ఘనపూర్ లో ఆదివారం నిర్వహించిన శ్రీ శ్రీ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణం, జాతర మహోత్సవంలో ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, కాశి రెడ్డి, రాజ్ కుమార్, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## లింక్ రోడ్డు సమస్యలు పరిష్కరించే అధికారులు, నాయకులే లేరా..?



ప్రభాత సూర్య // మాడుగులపల్లి మండలం, మార్చి 1 (ప్రతినిధి): నల్గొండ జిల్లా మాడుగులపల్లి మండలం చిరుమర్తి గ్రామం పంచాయతీ పరిధిలోని లింక్ రోడ్డు దుస్థితి గ్రామ ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోంది. చిరుమర్తి గ్రామాన్ని తిపర్తి మండలం గోదావరిగూడం గ్రామంతో కలిపే ఈ రహదారి గత 15 సంవత్సరాలుగా అస్తవ్యస్తంగా మారి, గుంటలమయం అయింది. ఈ రోడ్డును తాత్కాలికంగానైనా పూడ్చాలని అధికారులు, రాజకీయ నాయకులు, ప్రస్తుతం అధికారంలో ఉన్న సర్పంచ్లకు పలుమార్లు వినతి పత్రాలు ఇచ్చినా ఎటువంటి స్పందన లభించలేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల సమయంలో "మేమే రోడ్డు వేస్తాం" అంటూ హామీలు ఇచ్చిన నాయకులు గెలిచిన తర్వాత మాత్రం హామీలను పక్కన పెట్టారని ఆరోపిస్తున్నారు. ఏదో ఒక ఫండ్ ద్వారా గుంటలు పూడుస్తామని చెప్పిన వారు, ఇప్పుడు "ఇది మా పరిధిలోకి రాదు", "మా మండలం కాదు" అంటూ బాధ్యత తప్పించుకుంటున్నారని గ్రామస్తులు విమర్శిస్తున్నారు. వర్షాకాలంలో రోడ్డంతా నీటితో నిండిపోతూ, మోకాళ్ల లోతు గుంటల్లో వాహనాలు నడపాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. అర కిలోమీటర్ దూరం వెళ్లడానికి రెండు గంటల సమయం పడుతోందని వాహనదారులు చెబుతున్నా రు. ప్రాణా లను పణంగా పెట్టుకుని ప్రయాణించాల్సిన పరిస్థితి నెలకొన్న నేపథ్యంలో, ఇకపై ఓట్ల కోసం అబద్ధపు వాగ్దానాలు చేస్తే గ్రామాల్లోకి రానివ్వమని ప్రజలు హెచ్చరిస్తున్నారు. ఎమ్మెల్యే అయినా, సర్పంచ్ అయినా ఈ చిన్న రహదారి సమస్యను పరిష్కరించకపోతే ఓటుతోనే బుద్ధి చెబుతామని ఇరు గ్రామాల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి లింక్ రోడ్డు సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని చిరుమర్తి, గోదావరిగూడం గ్రామాల ప్రజలు కోరుతున్నారు.



## కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలి

### ఐద్వా మండల కార్యదర్శి కొండమడుగు నాగమణి డిమాండ్

**భువనగిరి, మార్చి 01(ప్రభాత సూర్య):** అధికారంలోకి వస్తే మహిళలకు సంబంధించిన సమస్యలన్నింటినీ పరిష్కరించి వారి సంక్షేమానికి పెద్ద ఎత్తున పాటు పడతామని చెప్పి హామీలు ఇచ్చి గెలిచిన రెండు సంవత్సరాల్లో ఇచ్చిన హామీలకు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) భువనగిరి మండల కార్యదర్శి కొండమడుగు నాగమణి విమర్శించారు. ఆదివారం ఐద్వా రాష్ట్ర కమిటీ పిలుపు భాగంగా ఒక్కరోజు సభ్యత్వ కార్యక్రమాన్ని భువనగిరి మండలం ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో ఇంటింటికి ఐద్వా నాయకత్వంతో కలిసి సభ్యత్వం చేర్పించడం జరిగింది. ఈ సందర్భంగా నాగమణి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇందిరమ్మ కానుక పేరుతో కళ్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం ఇస్తామని, మహాలక్ష్మి కింద నెలనెలకు మహిళలకు రూ. 2500 ఇస్తామని, విద్యార్థినీలకు స్కూటీలు, బీడీ కార్మికులకు, ఒంటరి మహిళలకు, వితంతువులకు పింఛన్ పెంపు వంటి హామీలేవి అమలు చేయకుండా మొండి చెయ్యి చూపిస్తున్నదని అన్నారు. డ్వాక్రా




గ్రూపులకు వడ్డీ లేని రుణాలు ఇస్తానని నేటికీ ఇవ్వడం లేదని, గ్యాస్ సబ్సిడీ కూడా అందడం లేదని, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కూడా అమలు చేయలేదని కేవలం ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం మినహా ఏది అమలు చేయడం లేదని ఈ ఆర్టీసీ బస్సు కూడా అన్ని గ్రామాలకు రావడం లేదని అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మూడవ సారి అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళల మీద దాడులు, దౌర్జన్యాలు, హత్యలు, అత్యాచారాలు పెరిగాయని విమర్శించారు. నాటి మనువాద సిద్ధాంతాన్ని మళ్లీ తీసుకొచ్చి మహిళలను వంటింటికే పరిమితం చేయాలనే ఆలోచనలను చేస్తున్నదని అన్నారు. ఈ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా, మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం, విషయము పథకాల అమలు కోసం మహిళలు ఐక్యంగా ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐద్వా మండల సహాయ కార్యదర్శి కొండ హైమావతి, వ్యవసాయ కార్మిక సంఘం మండల ఉపాధ్యక్షురాలు కూకుట్ల చొక్కాకుమారి, గ్రామానికి సంబంధించిన కొండ శోభారాణి, రాంపల్లి కృష్ణవేణి, రాంపల్లి కలమ్మ, ఎడ్ల జ్యోతి, ఎడ్ల పుష్ప, ఎడ్ల సునీత, ఆకారం తులసమ్మ, బొజ్జ హేమలత, మెరుగు సుశీల, మెరుగు మహేశ్వరి, గౌటి మంజుల తదితరులు పాల్గొన్నారు.

# వసంతనగర్ డివిజన్,ధర్మారెడ్డి కాలనీ ఫేజ్-2లో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం

## మౌలిక సదుపాయాల కల్పనలో ప్రజా ప్రభుత్వం ముందుంటుంది

## సొంత నిధులతో కాలనీ పార్కులో బెంచీలను ఏర్పాటు చేయడం అభినందనీయం

## కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ బండి రమేష్



కూకట్ పల్లి, మార్చి 01 (ప్రభాత సూర్య) : మనిషి కనీస అవసరాలు అయిన తాగునీరు, విద్యుత్తు, రహదారులు వంటి మౌలిక సదుపాయాల కల్పనలో ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ స్పష్టం చేశారు. కూకట్‌పల్లి నియోజకవర్గం, వసంతనగర్ డివిజన్‌లోని ధర్మారెడ్డి కాలనీ ఫేజ్-2లో ఆదివారం ప్రత్యేక అభివృద్ధి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. వసంతనగర్ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాకినేని యాకనారాయణ (వినోద్) తన సొంత నిధులతో కాలనీ పార్కులో బెంచీలను ఏర్పాటు చేయడంతో పాటు, బాక్స్ క్రికెట్ గ్రౌండ్ నిర్మాణానికి తన వంతు సహకారాన్ని అందించారు. కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ బండి రమేష్ ముఖ్య అతిథిగా విచ్చేసి ఈ అభివృద్ధి పనులను ప్రారంభించారు. అనంతరం కాలనీ పార్కులో ఏర్పాటు చేసిన సభలో కాలనీ వాసులు తమ సమస్యలను బండి రమేష్ దృష్టికి తీసుకువెళ్లారు. ఆయన వెంటనే స్పందించి, సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కాలనీ అభివృద్ధికి నిరంతరం తోడ్పాటునందిస్తున్న బండి రమేష్ ని, మాకినేని యాకనారాయణ (వినోద్)ని కాలనీ వాసులు ఘనంగా సన్మానించారు. అనంతరం బండి రమేష్ మాట్లాడుతూ ధర్మారెడ్డి కాలనీలో నీటి సమస్యపై స్పందన కాలనీ పార్క్‌లో తాగునీటి సౌకర్యం లేకపోవడంతో వాకింగ్‌కు వచ్చే వృద్ధులు, మహిళలు ఇబ్బందులు పడుతున్నారని కాలనీవాసులు రమేష్ దృష్టికి తీసుకువచ్చారు. సమస్యను శ్రద్ధగా విన్న రమేష్, వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన తెలిపారు. ట్రాఫిక్ సమస్యలపై కీలక ప్రకటనలు కూకట్ పల్లి నియోజకవర్గంలో ప్రధానంగా ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉందని రమేష్ పేర్కొన్నారు. దీనికి శాశ్వత పరిష్కారం కోసం మూసాపేట వై జంక్షన్ వద్ద రూ.180 కోట్ల వ్యయంతో వంతెన నిర్మాణం చేపట్టే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. అలాగే జేఎన్టీయూ చౌరస్తా వద్ద ఫ్లైఓవర్ నిర్మాణంపై అధికారులు చర్చలు జరుపుతున్నారని వెల్లడించారు. ఈ ప్రాజెక్టులు పూర్తి అయితే ట్రాఫిక్ సమస్యకు గణనీయమైన ఉపశమనం కలుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. విద్య, వైద్య రంగాలకు ప్రాధాన్యం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని తెలంగాణ ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని రమేష్ తెలిపారు. కూకట్ పల్లి లో ఇంటర్, డిగ్రీ కళాశాలల ఏర్పాటు కోసం స్థల పరిశీలన జరుగుతోందని చెప్పారు. యువతకు సమీపంలోనే నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. అలాగే కెపిహెచ్బి కాలనీలో వంద పడకల ఆసుపత్రి నిర్మాణం ఇప్పటికే ప్రారంభమైందని తెలిపారు. ఈ ఆసుపత్రి పూర్తి అయితే పరిసర ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని చెప్పారు.

### ప్రజలతో నేరుగా మమేకం

ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకోవడమే లక్ష్యంగా కాలనీల్లో పర్యటనలు కొనసాగిస్తున్నామని రమేష్ పేర్కొన్నారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రతి ఇంటికి చేరేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సాయిబాబా చౌదరి, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, ప్రవీణ్, వినోద్, రంగమోహన్ రావు, భాను ప్రకాష్, రజిత, పిడికిడి గోపాల్ చౌదరి, శివ చౌదరి, ధర్మారెడ్డి కాలనీ ప్రెసిడెంట్ నరసింహారెడ్డి, సెక్రటరీ దయాకర్ గుప్త ఎస్.ఎస్. కాలనీ పెద్దలు సంపత్ రెడ్డి, కాలనీ వాసులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చర్చలంటూనే నమ్మకద్రోహంతో ఇరాన్ పై అమెరికా,ఇజ్రాయిల్ సాగిస్తున్న హంతక దాడులను ఖండించండి...



**ఆలేరు మార్చి 1 ప్రభాత సూర్య .. :** ఇరాన్ పై అమెరికా,ఇజ్రాయిల్ దాడులను సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తుందని జిల్లా కార్యదర్శి ఆర్.జనార్ధన్ అన్నారు. ఆదివారం రోజున ఇరాన్ పై అమెరికా,ఇజ్రాయిల్ సాగిస్తున్న హంతక దాడులను ఖండిస్తూ సీపీఐ ఎం.ఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆలేరు లో నల్లజండాలతో నిరసన తెలుపుతూ అమెరికా,ఇజ్రాయిల్ దిష్టి బొమ్మలను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక ప్రక్క చర్చలంటూనే నమ్మక ద్రోహానికి పాల్పడుతూ ఇరాన్,మధ్యప్రాచ్యంలో అగ్నిగుండంగా మార్చుతూ ప్రజలపై,స్కూల్ పిల్లలను టార్గెట్ చేస్తూ హంతక దాడులకు పాల్పడటం అమానవీయ చర్య అని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు.ఇప్పటికే మూడో ప్రపంచ దేశాల అంతర్గత విషయాలలో జోక్యం చేసుకుంటూ ప్రపంచ దేశాల ప్రజలకు తీరని అన్యాయానికి పాల్పడుతుందని, వెనుజూ వెల లో ఆ దేశాధ్యక్షున్ని,అతని భార్యను కిడ్నాఫ్ చేయడం,పాలస్తీనా పై ఇజ్రాయిల్ ద్వారా ఎడతెరిపి లేకుండా దాడులు చేస్తూ ప్రజలను ఊచకోతకోస్తూ రక్తం మరిగిన పులిలా గాండ్రించడం ను ప్రపంచ దేశాలు, ప్రజలు తీవ్ర ప్రమాదంగా చూడాలని,అమెరికా సామ్రాజ్యవాదం ఆయా దేశాలపై సాగిస్తున్న హంతక దాడులకు వ్యతిరేకంగా పోరాడిలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఎం.ఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి ఇక్కిరి సహదేవ్,ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు పద్మ సుదర్శన్,పీ ఓ డబ్ల్యూ జిల్లా అద్యక్షులు ఆర్.సీత, మందనపల్లి గ్రామ ఉపసర్పంచ్ పద్మ శశిరేఖ, పీ ఓ డబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి మాలోత్ సుగుణ, ఏ ఐ కే ఎం ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మామిడాల బాల మల్లేష్,మాలోత్ మోతీలాల్,తమ్మడి మాధవి,గడ్డం పద్మ,ఇక్కిరి మాధవి,కొమ్మిడి లత, తమ్మడి రమేష్, కుర్రి మార్కండేయ,గడ్డం సత్తి తదితరులు పాల్గొన్నారు.

# ఉత్సాహభరితంగా విధా స్కూల్ వార్షికోత్సవం



**ప్రభాత సూర్య, శేరిలింగంపల్లి :** సైబరాబాద్ నగరంలోని చందానగర్ ప్రాంతానికి చెందిన విధా స్కూల్ ఆధ్వర్యంలో నిర్వహించిన వార్షికోత్సవ (అన్యువల్ డే) కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ వేడుకలు బీ.హెచ్.ఎల్ కమ్యూనిటీ సెంటర్ వేదికగా ఉత్సాహభరితంగా సాగాయి. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, ఆటపాటలు, సంగీత కార్యక్రమాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. చిన్నారులు తమ ప్రతిభను చాటుతూ చేసిన రంగస్థల ప్రదర్శనలు సభికుల్లో ఉత్సాహాన్ని నింపాయి. ప్రత్యేకంగా చిన్నారుల నృత్యాలు, సమూహ గీతాలు, థీమ్ ఆధారిత ప్రదర్శనలు అందరి మనసులు దోచుకున్నాయి. కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు తమ స్కూల్ గురించి గొప్పగా మాట్లాడారు. తమకు విధా స్కూల్‌లో లభిస్తున్న విద్య, ఉపాధ్యాయుల సహకారం, స్నేహపూర్వక వాతావరణం గురించి పిల్లలు ఆనందంగా వివరించారు. స్కూల్ తమను కేవలం చదువులకే కాకుండా కళలు, క్రీడలు, సాంస్కృతిక రంగాల్లోనూ ముందుకు నడిపిస్తోందని విద్యార్థులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ, విద్యార్థుల్లోని అంతర్లీన ప్రతిభను వెలికితీయడమే విధా స్కూల్ ప్రధాన లక్ష్యమని తెలిపారు. విద్యతో పాటు విలువలు, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసాన్ని అలవరచడంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నామని చెప్పారు. ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు పిల్లల వ్యక్తిత్వ వికాసానికి ఎంతో దోహదపడతాయని పేర్కొంటూ విద్యార్థులను ప్రోత్సహించారు. కార్యక్రమానికి హాజరైన తల్లిదండ్రులు పిల్లల ప్రతిభను చూసి హర్షం వ్యక్తం చేశారు. స్కూల్ నిర్వహిస్తున్న ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీస్తున్నాయని ప్రశంసించారు. మొత్తం మీద విధా స్కూల్ నిర్వహించిన వార్షికోత్సవం విజయవంతంగా ముగిసింది.




## ఎపిక్ కల్చరల్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు గా పాశం రవీందర్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా జలే వెంకట్ రెడ్డి

### ఎపిక్ కల్చరల్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

**తుర్కయంజాల్, ప్రభాత సూర్య:** ఆదిభట్ల సర్కిల్ తొర్రూర్ డివిజన్ పరిధిలోని మన్నెగూడ ఎపిక్ కల్చరల్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అసోసియేషన్ అధ్యక్షులుగా పాశం రవీందర్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా జలే వెంకట్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా నరేశ్ కుమార్, జాయింట్ సెక్రటరీగా డివిజి కృష్ణ, ఆర్గనైజింగ్ సెక్రటరీగా పి. నవీన్ రెడ్డి, ట్రెజరర్ గా ఎం. నర్సింహ రెడ్డి, కల్చరల్ సెక్రటరీ గా జి. రవి, ఈసీ మెంబర్ లుగా పి. రమణ రెడ్డి, ఎం. అర్చన, పి. శ్రీ రామ్ రెడ్డి, అసోసియేషన్ సభ్యులుగా నరసింహ స్వామి, నరోత్తం రెడ్డి, మన్నెం రెడ్డి, కొండల్ రెడ్డి, రామ చారి, కవిత, నిర్మల తదితరులు నియమితులయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులుగా పాశం రవీందర్ రెడ్డి మాట్లాడుతూ కాలనీ అభివృద్ధికి, సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు పాల్గొన్నారు.

## ఘనంగా సీనియర్ విలేకరి నట రాజ్ గౌడ్ జన్మదిన వేడుకలు.



**ప్రభాత సూర్య నర్సాపూర్ మార్చి01:** నర్సాపూర్ సీనియర్ రిపోర్టర్ నటరాజ్ గౌడ్ జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు.జన్మదినం సందర్భంగా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి కేకు కట్ చేసి జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వివిధ పార్టీలకు చెందిన నాయకులు పార్టీలకతీతంగా వచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రమణ గౌడ్, మాజీ ఎంపీ పి హరి కృష్ణ, మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త,మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్,సర్పంచి వెంకటేష్,మాజీ సర్పంచి శ్రీనివాస్ గౌడ్, బి ఆర్ ఎస్ నాయకులు కృష్ణా రావు,శ్రీనివాస్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## స్వయం ఉపాధితో ఆదాయ మార్గాలు పెంపొందించుకోవాలి....



**ఆలేరు మార్చి 1 ప్రభాత సూర్య.:** స్వయం ఉపాధితో ఆదాయ మార్గాలు పెంపొందించుకోని ఉపాధి మార్గాల ద్వారా ఆర్థికంగా ఉన్నతంగా యువత ఎదగాలని కాంగ్రెస్ నాయకులు బీజన భాస్కర్ సూచించారు. ఆలేరు పట్టణంలో ఆదివారం రోజున శ్రీ రేణుక ఎల్లమ్మ ఎలక్ట్రికల్ ప్రారంభోత్సవంలో వారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ముదికొండ శ్రీకాంత్, పోరెల్ల సతీష్, దూడల రాజశేఖర్ గౌడ్, ఎలక్ట్రిషన్ షాపు యజమాని బింగి సతీష్, భోగ శివ, గాండ్ల సంపత్, ఎండి మక్మూద్, మైల సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## ఐదో వార్డు సమస్యలను పరిష్కరించాలి...

**ఆలేరు మార్చి 1 ప్రభాత సూర్య:** ఆలేరు మున్సిపల్ చైర్మన్ నూతనంగా ఎన్నికైన బీజాన బాలమణి భాస్కర్ ను ఆదివారం రోజున స్థానిక ఐదో వార్డు సభ్యులు డాక్టర్ మైలబోయిన వినోద్ కుమార్, వెలుగుల రమేష్ కుమార్ శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఐదో వార్డు సమస్యల గురించి నూతనంగా సీసి రోడ్డులు నిర్మించాలని , మురికి కాలువలు, మోరీల శుభ్రత గురించి వివరించారు. అనంతరం చైర్మన్ బీజన బాలమణి భాస్కర్ మాట్లాడుతూ అతి త్వరలో వార్డును పర్యటించి వార్డులో సమస్యలను పరిశీలించి అభివృద్ధి దిశలోకి తీసుకెళ్తానని తెలిపారు.






## టంగుటూరు గ్రామ సర్పంచ్ జూకంటి అనిల్ నిర్వహించిన బడిబాట కార్యక్రమానికి విశేష ఆదరణ.....

**ఆలేరు మార్చి 1 ప్రభాత సూర్య:** ఆలేరు మండలం టంగుటూరు గ్రామంలో గ్రామ సర్పంచ్ జూకంటి అనిల్ మరియు పదిమంది వార్డు సభ్యులతో నిర్వహించిన బడిబాట కార్యక్రమానికి గ్రామ ప్రజల నుండి విశేష ఆదరణ లభించింది. ఈ సందర్భంగా సర్పంచ్ జూకంటి అనిల్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి విద్య ప్రమాణాల పెంపు లక్ష్యంగా చేపట్టిన కార్యక్రమానికి గ్రామంలో విద్య చైతన్యాన్ని కలిగిందని తెలిపారు. ప్రైవేటు పాఠశాలకు వెళ్తుమంది సుమారు 68 మంది విద్యార్థులు గ్రామ ప్రాథమిక పాఠశాలలో మరియు ఉన్నత పాఠశాలలో చెరేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. గడపగడపకు వెళ్లి ప్రభుత్వ పాఠశాలలో అమలవుతున్న నాణ్యమైన విద్య కార్యక్రమాలు, సదుపాయాలు, నాణ్యమైన విద్య కార్యక్రమాలు గురించి గ్రామస్తులకు వివరించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హితవతు కట్ట రాజిరెడ్డి, ప్రధానోపాధ్యాయులు కోడం రమాదేవి, ఉపాధ్యాయులు రవికుమార్, శ్రీనివాస్, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, వెంకట్ రెడ్డి, లింగయ్య, వెంకటయ్య, గ్రామ యువకులు, గ్రామ సంఘాల వివిధ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ప్రైవేట్ ఎలక్ట్రికల్ టెక్నీషియన్ ఫెడరేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ



**ఖమ్మం( ప్రభాత సూర్య ప్రతినిధి):** తెలంగాణ రాష్ట్ర ప్రైవేట్ ఎలక్ట్రికల్ టెక్నీషియన్ ఫెడరేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ నిన్న నేలకొండపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు షేక్ నాగల్ మీరా మాట్లాడుతూ ఐక్యమత్యంతో యూనియన్ బలవపీతం చేసి ఎలక్ట్రిషన్ అందరూ ఒకరికొకరు సహాయ సహకారాలు అందించుకోవాలని కోరారు. ఈ సమావేశంలో ఎలక్ట్రీషియన్ యూనియన్ సభ్యులు నాగుల్ మీరా రహీంతుల్లా మదార్ సాహెబ్ వీరస్వామి శంకర్ సింగ్ దామోదర్ రావు మస్తాన్ రావు చిట్టా సైదారెడ్డి వీసం శ్రీనివాసరావు వీరబాబు వున్నం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

## ఆరెగుడెం ఉన్నత పాఠశాలలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

### ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి బి చలపతిరావు

**ఖమ్మం ( ప్రభాత సూర్య ప్రతినిధి):** నేలకొండపల్లి మండల పరిధిలోని ఆరెగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలకు మండల విద్యాశాఖ అధికారి బి చలపతి రావు హాజరయ్యారు. విద్యార్థులు బంక మట్టితో తయారుచేసిన దాదాపు రెండు వేలకు పైగా సీడ్ బాల్స్ ను తయారు చేశారు.విద్యార్థులు మట్టితో చేసిన అలంకరణ వస్తువులను సైన్స్ రంగోలి లో భాగంగా పర్యావరణాన్ని పరిరక్షించాలి అనే విషయాన్నితెలియజేస్తూ సైన్స్ రంగోలిని విజయవంతం చేశారు. నిత్యజీవితంలో విజ్ఞాన శాస్త్రం యొక్క పాత్ర అనే అంశంపై డెబిట్ కాంపిటేషన్ నిర్వహించారు.మండల విద్యాశాఖ అధికారి చలపతిరావు మాట్లాడుతూ

సైన్స్ ప్రదర్శనలు నమూనాలు మరియు ప్రయోగాలు విద్యార్థుల సృజనాత్మకతను ప్రతిబింబిస్తాయి. విద్యార్థులు పరిశోధన దృక్పథంతో ముందుకు సాగాలని సైన్స్ ద్వారా సమాజానికి సేవ విద్యార్థులు శాస్త్రీయ ఆలోచన పరిశోధన శక్తి పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు.ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గిస్తూ పర్యావరణానికి మేలు చేస్తూ అందరికి ఆదర్శంగా ఉండాలని కోరడం జరిగింది అనంతరం సైన్స్ ఎగ్జిబిషన్లో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వడ్డే విశాల జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ జిల్లా సమన్వయకర్త ఇనుముల వెంకటేశ్వర్లు సైన్స్ ఉపాధ్యాయులు రుక్మిణి ఉపాధ్యాయులు వెంకన్న బసవేశ్వర రావు నాగుల మీరా తారా బేగం మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది.




## ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం

# శుభ పరిణామం



**చౌటుప్పల్,మార్చి 01,(ప్రభాత సూర్య):** మునుగోడు నియోజకవర్గానికి ఇంటిగ్రేటెడ్ స్కూలు రావడం శుభ పరిణామమని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం మునుగోడులోని దుబ్బ కాలువ రోడ్డులో 200 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించ తలపెట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, నల్గొండ జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్, టీజీఈడబ్ల్యు ఐడిసి ఎండి గణపతి రెడ్డి లతో కలిసి మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి భూమిపూజ చేసారు.అనంతరం అందరితో కలిసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో పాల్గొని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ... దేశంలో ఏ రాష్ట్రంలో చేయలేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ఇంటిగ్రేటెడ్ స్కూల్ పథకాన్ని తీసుకొచ్చిందన్నారు. రాష్ట్రంలో ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు పూర్తయిన తర్వాత దేశంలోని ప్రతి రాష్ట్రం తెలంగాణ వైపే చూస్తుంద న్నారు.తమ చిన్నప్పుడు చదువుకునేటప్పుడు బడిలో కులాల ప్రస్తావన తెలియదని,అన్ని కులాల వాళ్ళం ఒకే బడిలో కలిసిమెలిసి స్నేహపూర్వకంగా చదువు కునే వాళ్ళమని గుర్తుచేశారు. మళ్లీ ఇప్పుడు ఇంటిగ్రే టెడ్ పాఠశాలల్లో కులాలకు అతీతంగా అందరూ కలిసి చదువుకోవచ్చునన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మునుగోడు నియోజకవర్గ ప్రజల తరఫున ధన్యవాదాలు ప్రత్యేక తెలిపారు. మునుగోడు నియోజకవర్గ కేంద్రంలో 200 కోట్ల రూపాయల వ్యయంతో, 2500 మంది విద్యార్థుల కోసం ఇంటిగ్రేటెడ్ స్కూలు నిర్మాణం చేసుకోవడం శు భపరిణామమన్నారు.

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో 79 ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు ప్రారంభమవుతు న్నాయని తెలిపారు.
- వీటిలో సుమారు రెండు లక్షల మంది విద్యార్థులకు నాణ్యమైన విద్య లభిస్తుందన్నారు.ఈ పాఠశాలలో అన్ని కులాల వారు,అన్ని మతాలవారు కలిసిమెలిసి చదువుకోవచ్చన్నారు.
- గత ప్రభుత్వం విద్యను గాలికి వదిలేసిందన్నారు. గత ప్రభుత్వం
- కొందరికి బర్లిచ్చారు, కొందరికి గొర్లిచ్చారు, కొందరికి చేప పిల్లలు ఇచ్చారు కానీ నాణ్యమైన విద్యను మాత్రం అందించలే దన్నారు. విద్య,వైద్యాన్ని గత ప్రభుత్వం గాలికి వదిలేసిందన్నారు. కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీయని, దేశంలో ఏ రాష్ట్రంలో చేయలేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ఇంటిగ్రేటెడ్ స్కూల్ పథకాన్ని తీసుకొచ్చిందన్నారు.
- ఈ స్కూళ్లు పూర్తయిన తర్వాత దేశంలోని ప్రతి రాష్ట్రం తెలంగాణ వైపే చూస్తోందని తెలిపారు. రాబోయే రెండు సంవత్సరాలలో ఈ స్కూలు నిర్మాణం పూర్తి అవుతుందన్నారు.
- గత ప్రభుత్వం ప్రాజెక్టుల పేరుతో లక్షల కోట్ల రూపాయల అప్పులు చేసిందని,అవి సీమాంధ్ర కాంట్రాక్టర్లకు లాభమయ్యాయన్నారు.
- తెలంగాణ రాష్ట్రంలో 76, 35,115 మంది విద్యార్థిని విద్యార్థులు తెలంగాణ రాష్ట్రంలో చదువుతున్నారు. ప్రైవేట్ సెక్టార్ లో 44 లక్షల మంది విద్యార్థులు చదివితే ప్రభుత్వ సెక్టార్లో 24 లక్షల మంది చదువుతున్నారని గుర్తు చేశారు.
- విద్య మొత్తం కార్పోరేట్ చేతిలోకి వెళ్ళిపోయిందని
- కనీసం 50 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ ఇన్స్టిట్యూషన్స్లో చదివే అవకాశం రావాలన్నారు.బడ్జెట్లో 10 నుండి 15% డ్జెట్ కేటాయిస్తే సాధ్యమవుతుందన్నారు.
- బడ్జెట్లో విద్యకు అత్యంత ప్రాముఖ్యత ఇవ్వాలని కోరారు.మునుగోడు నియోజకవర్గంలో 330 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయని వీటిలో చదివే విద్యార్థుల సంఖ్య 9,700 మంది విద్యార్థులు మాత్రమే ఉన్నారన్నారు.
- మునుగోడులో విద్యావ్యవస్థలో సమూల మైన మార్పులు ఎంతైనా తీసుకురావాల్సి ఉందన్నారు.
- కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మెస్ చార్జీలను పెంచామని గుర్తు చేశారు.
- విద్య విషయంలో రాబోయే రోజుల్లో చాలా చేయాల్సి ఉందన్నారు.
- హైదరాబాదుకు కూతవేటు దూరంలో ఉన్న మునుగోడు నియోజకవర్గంలో అభివృద్ధి లేదన్నారు.
- నల్గొండ జిల్లాలో అత్యంత వెనుకబడిన ప్రాంతం మునుగోడు నియోజకవర్గమని

- మా చిన్నప్పుడు బడిలో కులాల గురించి తెలియదు...
- రాబోయే రెండేళ్లలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ అందుబాటులోకి....
- నల్లగొండ జిల్లా అంటే రాష్ట్ర రాజకీయాల్లో టైగర్ జోన్....
- భవిష్యత్తులో నైపుణ్యంతో కూడిన విద్య అందుబాటులోకి..
- గత ప్రభుత్వం విద్య, వైద్యాన్ని గాలికి వదిలేసింది....
- విద్య, వైద్యంపై ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలి...
- ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి భూమి పూజ....
- ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి
- ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం

- ఈ నియోజకవర్గానికి ఎంతో చేయాల్సి ఉందన్నారు.ఇందులో భాగంగానే
- మొట్టమొదటి అడుగు ఈ ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణంకు ముందడుగు పడ్డదని సంతోషం వ్యక్తం చేశారు.
- నల్గొండ జిల్లా అంటే రాష్ట్ర రాజకీయాల్లో టైగర్ జోన్ అని,నల్లగొండ జిల్లా రాష్ట్ర రాజకీయాలను శాసించే జిల్లా అని తెలిపారు.
- విద్య,వైద్యంపై ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలి :ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం
- ఇంటిగ్రేటెడ్ స్కూలు ప్రారంభ సందర్భంగా ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ.. విద్యా వైద్యంపై ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలని అన్నారు. నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ స్కూలు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి శుభాభినందనలు తెలిపారు.
- నియోజకవర్గ అభివృద్ధి కోసం రాజ్ గోపాల్ రెడ్డి




తనవంతు ప్రయత్నం చేస్తున్నారన్నారు.

- భవిష్యత్తులో పేద విద్యార్థులకు నైపుణ్యంతో కూడిన విద్యను అందించే ప్రయత్నం జరుగుతుందని,
- ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు.
- కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలలో విద్యకు తక్కువ బడ్జెట్ కేటాయింపులు ఉన్నాయన్నారు.
- అందుకే ప్రభుత్వ పాఠశాలల్లో అరకొర వసతులు ఉన్నాయన్నారు.
- విద్య, వైద్యాన్ని కార్పొరేట్ శక్తులు వ్యాపారంగా మార్చాయన్నారు.
- ప్రభుత్వ పాఠశాలలో కనీస వసతులు కల్పించి ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.
- ప్రభుత్వ పాఠశాలలో టీచర్ల కొరత ఉన్నదని,
- నియోజకవర్గ కేంద్రంలో ఇంటిగ్రేటెడ్ పాఠశాల రావడం శుభ పరిణామమని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల నాయకులు,వివిధ గ్రామాల సర్పంచులు, కౌన్సిలర్లు,వార్డు మెంబర్లు,కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## SC వర్గీకరణ పోరాటంలో అమరులైన మాదిగ అమర వీరులకు ఘన నివాళులు.....

**ఆలేరు మార్చి 1 ప్రభాత సూర్య ... :** రాజ్యాంగబద్ధంగా అమలవుతున్న ఎస్సీ రిజర్వేషన్లను ఏబిసిడిలుగా వర్గీకరించాలని రాజ వర్గీకరణకు పార్లమెంట్ లో బిల్లు పెట్టి చట్టబద్ధత కల్పించకుండా ప్రభుత్వాలు కాలయాపన చేస్తూ తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్న కాలంలో నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు నమ్మించి మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ మాదిగల ఆగ్రహానికి గురై గాంధీభవన్‌పై దాడి చేసిన ఘటనలో ప్రమాదావ శత్తు 90% కాలి తీవ్రంగా గాయపడి మృతి చెందిన ఎమ్మార్పీఎస్ మాదిగ జాతి యుద్ధ వీరులైన పొన్నాల సురేంద్ర మాదిగ. దామోదర్ మాదిగ మహేష్ మాదిగ మరియు హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముట్టడిలో భాగంగా పోలీస్ లాఠీ చార్జీలో గాయపడి మృతి చెందినభారతి మాదిగ చిత్రపటాలకు ఆదివారం రోజున పూలమాలవేసి బీఆర్ అంబేద్కర్ విగ్రహం ఆవరణలో వీ=రూ ఆధ్వర్యంలో మాదిగ అమర వీరుల చిత్రపటాలకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. వీ=రూ రాష్ట్ర నాయకులు మీ=రూ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఎస్సీలను ఏబిసిడిలు గా వర్గీకరించాలని, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాం లో ఎస్సీ వర్గీకరణపై తీవ్ర




నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్న కాంగ్రెస్ పార్టీ వైఖరికి నిరసనగా గాంధీభవన్ పై దాడి చేసిన ఘటనలో ప్రమాదవశత్తు కాలి తీవ్ర గాయాలతో మర్చి 1వ తేదీన మరణించడం జరిగిందని తెలిపారు. కెసిఆర్ ప్రభుత్వ హయాంలో 2017 నవంబర్ 6 తేదిన ఎస్సీ వర్గీకరణ పై తెలంగాణ ముఖ్యమంత్రి అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి ఢిల్లీకి తీసుకువెళ్లాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్త ఉద్యమ కార్యాచరణలో భాగంగా హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్ ముందు జరిగిన నిరసన ధర్నాలో పోలీసుల చార్జీలో గాయపడి స్పృహ తప్పి మృతి చెందిన దర్శనాల భారతి మాదిగ మృతి చెందడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలవుతుందంటే అది ఎంతోమంది మాదిగ అమరవీరుల ఉద్యమకారుల మిలిటెంట్ ప్రజా పోరాటాల త్యాగ ఫలితమేనని తెలిపారు. ప్రస్తుతం తెలంగాణలో ఎస్సీలకు కొనసాగిస్తున్న 15 శాతం రిజర్వేషన్లను జనాభా నిష్పత్తి ప్రకారంగా పెంచి అమలు చేయాలని మరియు విద్యా ఉద్యోగ రాజకీయ రంగాలలో మాదిగ మాదిగ ఉపకులాలకు సరియైన ప్రాతినిత్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాదిగ ఎమ్మార్పియస్ మండల అధ్యక్షులు కందుల నర్సింగ్ రావ్ మాదిగ ,ఎమ్మార్పియస్ పట్టణ అధ్యక్షులు పుల్లూరు రవి ,మాదిగ ఎమ్మార్పియస్, ఎంఎస్పీ,యం ఎస్ ఎఫ్ మండల నాయకులు,గ్యార భిక్షపతి మాదిగ,తక్కెల్లా బాలరాజ్ మాదిగ,కునూరి దుర్గ ప్రసాద్ మాదిగ, సుంచు బాలయ్య మాదిగ,వెల్దండి ఎల్లయ్య మాదిగ,కందుల దిలీప్ కుమార్ మాదిగ,బొల్లం రమేష్ మాదిగ,గూడెపు ఉదయ్ మాదిగ,కల్లెపు కేశవులు మాదిగ,పంగ దశరథ మాదిగ,పర్రె ప్రభాకర్ మాదిగ,గుండ్లగూడెం సంపత్ మాదిగ,పల్లెర్ల అంజయ్య మాదిగ,పుల్లూరి వినోద్ మాదిగ,గంధమల్ల కమలాకర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు



## ఘనంగా రియాన్స్ జన్మదిన వేడుకలు

**ఖమ్మం( ప్రభాత సూర్య ప్రతినిధి ):** తెలంగాణ రాష్ట్ర గౌడ్ యువజన సంఘం అధ్యక్షులు పంది రాజు గౌడ్– శ్రీజ తనయుడు పంది రియాన్స్ రెండవ బర్త్ డే సందర్భంగా వేడుకలు ఘనంగా నిర్వహించారు.గౌడ్ సంఘం నాయకుల శ్రేయోభిలాషుల మధ్యలో అంగరంగ వైభవంగా జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.

## డిజిటల్ మార్కెటింగ్ తో మహిళలు ఆర్థికంగా ఎదగాలి

### జిల్లా బిజెపి అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి





**రామచంద్రపురం మార్చ్ 1 ప్రభాత సూర్య :** మండలం లోని భారతి నగర్ డివిజన్లో. డి. ఎమ్. ఎస్.సమృద్ధి సంస్థ ఫౌండర్ డా. అశ్లీషా ఏదల ఏర్పాటు చేసిన డిజిటల్ మార్కెటింగ్ ప్రదర్శనశాల ప్రారంభించిన సంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి. డి. ఎమ్. ఎస్.సమృద్ధి సంస్థ మహిళలకు డిజిటల్ మార్కెటింగ్ లో ట్రైనింగ్ ఇస్తు వారి యొక్క ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు చేయడం అభినందించిన విషయం. ఈ సంఘం ఎనిమిది సంఘాలు ఏర్పాటు చేసి హైదరాబాదు పరిసర ప్రాంతాలలో మహిళలకు డిజిటల్ మార్కెటింగ్ ఎలా చేయాలో నేర్పుతూ వారికి ఆర్థికంగా ఎలా ఎదగాలో నేర్పించడం చాలా సంతోషకర విషయం అని అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మహిళలు డిజిటల్ మార్కెటింగ్ ద్వారా ఆర్థికంగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐమీ సంస్థ అధ్యక్షురాలు రమా శ్రీనివాస్, గ్రోత్ ఆఫీసర్ వాసంతి చందా, సుజిత ట్రైనింగ్ ఆఫీసర్ , ట్రెజరర్ అనిత మరియు సభ్యులు జ్ఞానేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాదులో డ్రంక్ అండ్ డ్రైవ్... వందల సంఖ్యలో దొరికిపోయారు!

**వారాంతపు స్పెషల్ డ్రైవ్‌లో 787 మంది మందుబాబులు పట్టివేత**

**హైదరాబాద్ లిమిట్స్‌లో 506, సైబరాబాద్‌లో 281 కేసులు నమోదు**

**పట్టుబడిన వారిలో అత్యధికంగా బైక్ రైడర్లే ఉన్నట్టు వెల్లడి**

**ప్రమాదాలకు కారణమైతే భారతీయ న్యాయ సంహిత కింద పదేళ్ల జైలు**

రోడ్డు భద్రతే లక్ష్యంగా హైదరాబాద్, సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ల పరిధిలో వారాంతంలో నిర్వహించిన స్పెషల్ డ్రైవ్‌లో భారీ సంఖ్యలో మందుబాబులు పట్టుబడ్డారు. ఫిబ్రవరి 27, 28 తేదీల్లో చేపట్టిన ఈ తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న మొత్తం 787 మందిపై పోలీసులు కేసులు నమోదు చేశారు. హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు నిర్వహించిన తనిఖీల్లో మొత్తం 506 మంది పట్టుబడగా.. ఇందులో అత్యధికంగా 401 మంది ద్విచక్ర వాహనదారులే ఉండటం గమనార్హం. అలాగే 47 మంది ఆటో డ్రైవర్లు, 57 మంది కార్లు, ఇతర వాహనాల డ్రైవర్లు మద్యం మత్తులో వాహనాలు నడుపుతూ దొరికిపోయారు. వీరిలో బ్లడ్ ఆల్కహాల్ గాఢత (బీఏసీ) స్థాయి 300 పాయింట్లు దాటిన వారు కూడా 10 మంది ఉన్నారని పోలీసులు తెలిపారు. మరోవైపు సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు చేపట్టిన స్పెషల్ డ్రైవ్‌లో 281 మంది పట్టుబడ్డారు. ఇక్కడ కూడా 224 మంది బైక్ రైడర్లే ఉన్నారు. గత వారం (ఫిబ్రవరి 23–28) కోర్టుల్లో హాజరుపరిచిన వారిలో 13 మందికి జైలు శిక్ష పడగా, 5 మందికి జరిమానాతో పాటు సామాజిక సేవ శిక్ష విధించారు. మిగిలిన 200 మందికి జరిమానాలు విధించారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌పై జీరో టోలరెన్స్ ఉంటుందని జాయింట్ సీపీ స్పష్టం చేశారు. ఎవరైనా మద్యం మత్తులో వాహనం నడిపి ప్రాణాంతక ప్రమాదాలకు కారణమైతే.. కొత్త చట్టం ప్రకారం భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) సెక్షన్ 105 కింద పదేళ్ల వరకు జైలు శిక్ష పడే అవకాశం ఉందని సైబరాబాద్ పోలీసులు తీవ్రంగా హెచ్చరించారు. వాహనదారులు పోలీసులకు సహకరించాలని కోరారు.





# ఆర్యవైశ్యులు ఐక్యం కావలసిన ఆవశ్యకత

### పలువురు ఆర్యవైశ్యుల నేతలు

**మిర్యాలగూడ , మార్చి 1:-( ప్రభాత సూర్య):** ఆర్యవైశ్యులు ఆత్మ విమర్శ చేసుకోవాలని రాజకీయంగా ప్రాధాన్యత ఇవ్వని వారిని తిరస్కరించాలని పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక వాసవి భవన్ లో పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు, మిర్యాలగూడ మున్సిపల్ మాజీ చైర్మన్ తిరునగరు భార్గవ్ ఆధ్వర్యంలో ఇటీవల మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించిన ఆర్యవైశ్య మునిసిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, వార్డు కౌన్సిలర్లకు జరిగిన సన్మాన సభలో అఖిలభారత ఆర్యవైశ్య మహిళా నాయకులు రాయపూడి భవాని, ఆర్యవైశ్య సంఘం జిల్లా మాజీ అధ్యక్షులు తెడ్ల జవహర్ బాబు, పందిరి రవీందర్, చిట్యాల మున్సిపల్ చైర్మన్ పందిరి గీతాలు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఆర్య వైశ్యులకు అన్ని రాజకీయ పార్టీల నుండి సరైన ప్రాధాన్యత లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ పదవి ఆర్యవైశ్య ప్రముఖులకే కేటాయిస్తామని పలువురు రాజకీయ ప్రముఖులు అధికార ప్రతినిధులు ప్రకటించిన జనరల్ మహిళకు రిజర్వేషన్ కేటాయించిన మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ పదవిని ఉద్దేశపూర్వకంగా బీసీ మహిళలకు కేటాయించడం అన్యాయమన్నారు. పదవులు శాశ్వతం కాదని కనీస గౌరవం కూడా ఇవ్వని వారిని గుర్తుంచుకోవాలని, ఆర్యవైశ్యులు ఏ పార్టీలో పనిచేస్తున్న ఎన్నికల సమయంలో ఆయా ప్రాంతాలలో ఆర్యవైశ్యులు ఎన్నికల బరిలో ఉంటే వారికి ఓటు వేసి తమ నైతిక విలువలను చూపాలని పిలుపునిచ్చారు. మన ఓటు మన వాళ్ళకే వేయాలనే సంకల్పం రావాలని, ఓటు వేసే ముందు వాసవీ మాతాను స్మరించుకోవాలన్నారు. ఆర్యవైశ్యులకు సంబంధించి ఎలాంటి సమస్య వచ్చినా స్పందించే వరకే మద్దతు తెలపాలన్నారు. ఆర్యవైశ్యులు అంటే వ్యాపారం వ్యాపారం చేసుకుంటారని వారికి రాజకీయ ప్రాధాన్యత ఎందుకని చిన్నచూపు ఉందని దీనిని ప్రతిఘటించాల్సిన నైతిక బాధ్యత ప్రతి ఒక్క ఆర్యవైశ్యులపై ఉందన్నారు. పదవులు పొందిన ఆర్యవైశ్యులను ఆదరించాలని వారి పనుల విషయంలో ప్రత్యేక చొరవ చూపాలన్నారు. ఇప్పటికైనా ఆర్యవైశ్యులు సామాజిక రాజకీయ అంశాలలో తమ ధోరణి మార్చుకొని తాము దేనికైనా సిద్ధమనే విధంగా తయారు కావాలన్నారు. ఇటీవల మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించిన ఆర్యవైశ్య అభ్యర్థులు పందిరి గీత, గుడిపాటి క్రాంతి నవీన్, మిట్టపల్లి శ్రీదేవి కృష్ణయ్యలను ఆర్యవైశ్య సంఘం, అసోసియేషన్, వివిధ వాసవి క్లబ్ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కర్నాటి రమేష్, పట్టణ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గౌరు శ్రీనివాస్, బండారు కుశలయ్య, రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మిట్టపల్లి వెంకటేష్, మున్సిపల్ మాజీ చైర్మన్ తిరునగరు నాగలక్ష్మి, గుడగుంట్ల శరణ్య గణేష్, లకుమారపు సుష్మ శ్రీధర్, చిల్లంచర్ల శ్రీనివాస్, జయిని రాములు, లకుమారపు పాండురంగయ్య, వరుణ్, పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు, వాసవి క్లబ్ చైర్మన్లు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## కల్వకుంట్ల కవితను కలిసిన తారకరత్న భార్య అలేఖ్యారెడ్డి

**ఢిల్లీ లిక్కర్ కేసులో కవితకు ఊరట లభించడంపై అలేఖ్య హర్షం**

**కవిత నివాసానికి వెళ్లి ప్రత్యేకంగా శు భాకాంక్షలు తెలిపిన అలేఖ్య**

**నిజం గెలిచిందంటూ సోషల్ మీడియాలో ఆసక్తికర పోస్ట్**



ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితకు కోర్టు నుంచి భారీ ఊరట లభించిన విషయం తెలిసిందే. ఈ పరిణామం పట్ల ఆమె సన్నిహితులు, కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలోనే దివంగత నందమూరి తారకరత్న అర్ధాంగి అలేఖ్యారెడ్డి .. కవితను స్వయంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కవిత కుటుంబ సభ్యులతో కలిసి ఆమె విజయోత్సవంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా అలేఖ్యారెడ్డి తన ఇన్ స్టాగ్రామ్ ఖాతాలో కవితతో దిగిన ఫోటోను షేర్ చేస్తూ ఒక ఆసక్తికరమైన పోస్ట్ పెట్టారు. “నీ విజయం పట్ల చాలా సంతోషంగా ఉంది. నువ్వు నిరూపించుకున్నావ్.. నిజం వైపు నిలబడ్డావు.. చివరకు సాధించావు” అంటూ అలేఖ్య రాసుకొచ్చారు. ప్రస్తుతం ఈ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.గతంలోనూ అలేఖ్యారెడ్డి కల్వకుంట్ల కవితతో తనకున్న సుదీర్ఘ అనుబంధం గురించి సోషల్ మీడియాలో ప్రస్తావించారు. తమ స్నేహం గత 20 ఏళ్లుగా కొనసాగుతోందని, ఈ ప్రయాణంలో ఎన్నో ఆటుపోట్లు వచ్చినప్పటికీ తమ బంధం చెక్కుచెదరలేదని తెలిపారు. కవిత అంటే తనకు ఎంతో అభిమానమని, తామిద్దరం ఎప్పుడూ కలిసిమెలిసి ఉంటామని పేర్కొన్నారు. భవిష్యత్తులోనూ తమ స్నేహం ఇలాగే కొనసాగాలని అలేఖ్య ఆకాంక్షించారు.

## ఆ 5 గ్రామాలను తెలంగాణకు ఇచ్చేయండి: చంద్రబాబుకు సీపీఐ నారాయణ విజ్ఞప్తి

**ఈ ప్రతిపాదనకు చంద్రబాబు మానవత్వంతో అంగీకరించాలి**

**భద్రాద్రి ఆలయానికి కనీస సౌకర్యాలు లేవని వ్యాఖ్య**

**సామరస్యంగా సమస్యను ముగించాలని సూచన**

భద్రాచలం సమీపంలో ఆంధ్రప్రదేశ్‌లో విలీనమైన ఐదు గ్రామ పంచాయతీలను తిరిగి తెలంగాణకు అప్పగించాలనే ప్రతిపాదనకు సీపీఐ జాతీయ కంట్రోల్ కమిషన్ చైర్మన్ కె. నారాయణ మద్దతు తెలిపారు. ఈ విషయంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మానవతా దృక్పథంతో ఆలోచించి, సానుకూలంగా స్పందించాలని ఆయన కోరారు. శనివారం తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలోని పార్టీ కార్యాలయంలో నారాయణ విలేకరులతో మాట్లాడారు.ఇటీవల తెలంగాణ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సీఎం చంద్రబాబును కలిసి ఐదు గ్రామాలను తెలంగాణకు ఇవ్వాలని కోరారని, ఈ ప్రతిపాదన సమంజసంగా ఉందని నారాయణ అన్నారు. “భద్రాద్రి చుట్టుపక్కల ఉన్న ఐదు గ్రామ పంచాయతీలను తెలంగాణకు ఇవ్వడం ద్వారా మంచి పని చేసినట్టు అవుతుంది. ఈ ప్రతిపాదన న్యాయంగా ఉందని భావిస్తున్నాం” అని ఆయన పేర్కొన్నారు. భద్రాచలం దేవాలయం చాలా పెద్దదని, కానీ ఆలయంలోని చెత్తను పడేయడానికి కూడా స్థలం లేని దుస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. స్వామివారి విహార యాత్రకు కూడా వీలు లేకుండా పోయిందని అన్నారు.

## మార్చి 3న చంద్రగ్రహణం... భక్తులకు టీటీడీ అలర్ట్

**మార్చి 1, 2 తేదీల్లో స్లాట్ సర్వదర్శనం టోకెన్ల జారీని రద్దు చేస్తున్నామన్న టీటీడీ**

**వీఐపీ బ్రేక్, ఆర్జిత సేవలు సహా అన్ని ప్రత్యేక దర్శనాలు రద్దు చేస్తున్నట్లు వెల్లడి**

**మార్చి 3న రాత్రి 8:30 నుంచి తిరిగి దర్శనాలు ప్రారంభమవుతాయన్న టీటీడీ**

తిరుమల శ్రీవారి భక్తులకు తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) కీలక సమాచారం అందించింది. మార్చి 3వ తేదీన సంపూర్ణ చంద్రగ్రహణం ఉన్నందున, రెండు రోజుల పాటు స్లాటెడ్ సర్వదర్శనం (ఎస్ఎస్‌డీ) టోకెన్ల జారీని రద్దు చేస్తున్నట్లు అధికారికంగా ప్రకటించింది. ఈ నిర్ణయం ప్రకారం, మార్చి 1, 2 తేదీల్లో తిరుపతిలోని కౌంటర్లలో ఎస్ఎస్‌డీ టోకెన్లు జారీ చేయబడవు. టీటీడీ తెలిపిన వివరాల ప్రకారం, మార్చి 3వ తేదీన మధ్యాహ్నం 3:20 గంటల నుంచి సాయంత్రం 6:47 గంటల వరకు చంద్రగ్రహణం ఉంటుంది. ఆగమశాస్త్ర నియమాల అనుసరించి, గ్రహణ సమయంలో ఆలయాన్ని మూసివేయనున్నారు. ఈ క్రమంలో మార్చి 3న ఉదయం 9 గంటల నుంచి రాత్రి 7:30 గంటల వరకు శ్రీవారి ఆలయ తలుపులు మూసి ఉంటాయి. ఆలయ శుద్ధి, పుణ్యాహవచనం తర్వాత రాత్రి 7:30 గంటలకు ఆలయాన్ని తిరిగి తెరుస్తారు. గ్రహణం కారణంగా మార్చి 3న శ్రీవారికి నిర్వహించే ఆర్జిత సేవలైన అష్టదళ పాదపద్మారాధన, కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం వంటివాటిని టీటీడీ రద్దు చేసింది. వీటితో పాటు వీఐపీ బ్రేక్ దర్శనం, శ్రీవాణి, రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శనాలను కూడా రద్దు చేస్తున్నట్లు స్పష్టం చేసింది. భక్తులను రాత్రి 8:30 గంటల నుంచి సర్వదర్శనానికి అనుమతిస్తారు. అయితే, మార్చి 4వ తేదీ దర్శనానికి సంబంధించిన ఎస్ఎస్‌డీ టోకెన్లను యథావిధిగా మార్చి 3న జారీ చేయనున్నట్లు టీటీడీ తెలిపింది. భక్తులు ఈ మార్పులను గమనించి, తమ ప్రయాణాలను అందుకు అనుగుణంగా ప్రణాళిక చేసుకోవాలని టీటీడీ విజ్ఞప్తి చేసింది

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.